REGISTERED NO. M. 1287. చందాపోస్టేజితో రు 3-4-0.

ప్రథమవర్షము.] ఏప్రిల్ 1918. [సంచిక 10.



పిఠాపురము, గోదావరిజిల్లా.

## రాజపోషకులు.

శ్రీ ఇజ్జతాసాత్ శ్రీ కందుకూరు బాలసూర్యప్రసాదరావుబహద్దరు
వారు, దేవిడిజమీందారుగారు.

శ్రీ రావు వేంకటసూర్యారావుగారు, విశవ.

## పోషకులు.

శ్రీ దువ్వూరి వీరభద్రయ్యగారు, రాజమహేంద్రవరము.

శ్రీ రాజా మేకా వెంకటాద్రి అప్పారావుబహద్దూరుగారు,
వుయ్యూరు జమీందారుగారు, నూజవీడు.

శ్రీ చెలికాని లచ్చారావుగారు, చిత్రాడ.
జమీందారు (ఎర్నగూడెంవగైరా)

## సహాయులు.

శ్రీ మొక్కపాటి సుబ్బారాయుడుగారు, బి. ఎ.
పిఠాపురము రాజావారిదివానుగారు.

శ్రీ వెంపటి లక్ష్మీనరసింహముగారు బి. ఎ. ఎల్. టి.
హెడ్మాస్టరు, హెచ్. హెచ్. స్కూలు, బందరు,

శ్రీ మూర్గ కందాళం శేషావతారముగారు, పిఠాపురము.

## చందావివరము.

| | | | |
|---|---|---|---|
| చందాదారులకు సంవత్సరమునకు పోస్టేజితో | | | రు 3-4-0 |
| సహాయులకు | ,, | ,, | 6-4-0 |
| పోషకులకు | ,, | ,, | 12-4-0 |
| ప్రధానపోషకులకు | ,, | ,, | 25-4-0 |

రాజపోషకులకు వారివారిచిత్తానుసారము.

రిజిష్టరునంబరు ఎమ్. 1387. ఏప్రిల్ 1918 సంచిక 10.

శ్రీ

# ఆంధ్రసేవ.

యను

విద్యావిషయప్రధానమగు

మాసపత్రిక.

ప్రతిమాసాదిని వెలువడును.

శ్రీలకాకంగు వర్ణ—శైలశేషము నాంధ్రమునందుఁ జెల్పఁగాఁ
జాలినయట్టి ప్రౌఢ లనిశంబు శ్రమింపడి నాఁగఁజేయఁ దాఁ
దేలిన పత్రికాంగన యిదే చను దెంచెను విప్రధాత్రిపై
శీలముగల్గు నాంధ్రులకు సేవయొనర్పఁగ నాంధ్రసేవనాన్.

ఇది

శ్రీ రాజా రావు వేంకట కుమార మహీపతి
సూర్యరాయ ప్రభువరేణ్యుని రాజధానియగు
శ్రీమత్పీఠికాపురమున

నున్న

అద్దంకి మాధవశాస్త్రిగారి యాధిపత్యమున
శ్రీవిద్వజ్జనమనోరంజనీముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడి ప్రకటింపఁబడును.

1918.

కాపీరైటు.

సంవత్సరమునకుఁ జందా రు 3-0-0 లు.
మూఁడురూపాయలు మాత్రము.

# విషయసూచిక.


1. కృష్ణకుమారి—మ. రా, రా. శ్రీ నండూరి మూర్తిరాజుగారు, బి. ఏ.
2. మల్లె—మ. రా. రా. శ్రీ సుసర్ల సూర్యప్రకాశముగారు, టీచర్, ఆర్.సి.హెచ్. హైస్కూలు, పిఠాపురము.
3. స్వప్నకావ్యము—మ. రా. రా. శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహరావుపంతులుగారు, పిఠాపురము.
4. మానవధర్మములు—మ.రా.రా. శ్రీ పాలగుమ్మి సాంబమూర్తిగారు, బి.ఏ ఎల్.టి. రాజమండ్రి.
5. గృహనిర్మాణవస్తువులు—పూండి వెంకటరమణయ్యగారు, బి. ఏ. బి. సి. ఇ. కోయంబత్తూరు వ్యవసాయ కళాశాల.
6. అమలవర్మ (A translation to Hamlet) } మ.రా.రా.శ్రీ నండూరి మూర్తిరాజుగారు, బి. ఏ.
7. అలగ్జాండరు. (Alexander the Great) }
8. విజనసదనము (A Novel) } మ.రా.రా.శ్రీ కవుకొండల వెంకటరావుగారు, బి. ఏ. బి. ఎల్, రాజమండ్రి.

# కృష్ణకుమారి.

## గీతమాలిక.

ఏమహావీరవర్యుల ♦ కెంచి చూడ
ప్రాణములకంటె మానంబు ♦ బహుఘనంబొ
యేమహాశూరవర్యుల ♦ యుద్ధయశము
భరతభూమికి శాశ్వతా ♦ భరణ మగునొ
యేమహావీరమాతల ♦ నామమనన
మెల్లసతులకుసద్గర్వ ♦ హేతు వగునొ
యట్టిరసపుత్రకులముల ♦ యందు నెల్ల
నిష్కళంకము శుద్ధము ♦ నిరుపమాన
మనెడుకీర్తిని మొదటిదై ♦ యలరుచుండె
నుదయపురవంశ మతితరా ♦ భ్యుదయమునను.

---

ఆసువంశమునందలి ♦ యాఁడువారు
మొరకుతురకలకఱకుటం ♦ పరకు వెఱచి
వారిచెయిఁబట్టి సత్కుల ♦ గౌరవమ్ముఁ
బడఁగలిపినదుష్కీర్తి ♦ పాలుగారు.
చితినిఁ బడి ప్రాణముల వీడ ♦ సిద్ధమగుచు
తురకరాజులు బెట్టెడు ♦ నరకబాధ
లెల్లనోరిచి యీలువు ♦ నింత విడక
శాశ్వతంబగుకీర్తి ని ♦ ష్కల్మషముగ
గాచికొన్నారు సాధ్వీమ ♦ తల్లు లచట.

---

అందుఁ గృష్ణకుమారియన్ ♦ సుందరాంగి
యుదయపురరాజతనయయై ♦ యుదయమంది
యంతమందును గుణముల ♦ పొందునందు
నందఱకు నందరానిదై ♦ యబ్బురముగఁ
బెరిగి "రసపుత్రికమల" మన్ ♦ బిరుదుపేరుఁ
గాంచి భీమసింగుమహారాజు ♦ కన్నకూతు
కన్నెలందెల్ల కన్నాకు ♦ వన్నెమీఱు.
రాచకొమరులు తత్కీర్తి ♦ తత్ప్రతిభయు
వీనులకు విందుసేయఁగఁ ♦ బేర్మినామెఁ
బరిణయం బగువాంఛలఁ ♦ బరిఢవిల్ల
యోధపురరాజునకు నిచ్చి ♦ యుద్వాహంబు
సేయసమకట్టె భీముఁడా ♦ చిన్నదాని.

---

తానొకటిసేయనెంచిన ♦ దైవమొండుఁ
దలఁచు ననియెడుసామెత ♦ తథ్యముంగను
భీమసింహునిగుండియల్ ♦ వ్రీలిపోవఁ
గృష్ణకొమరితయూర్పుల ♦ నుష్ణమెసఁగఁ
బాపిదైవంబుయోధపు ♦ రీశునసువు
బాపె; నంతట మఱియొక ♦ వరునిఁగూర్చ
భీముఁ డాలోచనముసేసి ♦ విదితయశుఁడు
జయపురాధీశునకు నీయ ♦ సమ్మతించెఁ
గృష్ణవలదని వారావఁ ♦ గేటువుచ్చి.

---

అచట యోధపురీరాజ్య ♦ మాక్రమించి
నట్టిరాజంతఁ గుపితుఁడై ♦ బెట్టిదముగ

వార్త నంపెను భీమున ♦ కార్తి గొలుప
"అధిప నీకూతు నావంశ ♦ ముందు ముందు
నీయ నిశ్చయమొనరించి ♦ యిటుల నొరుల
కీయఁగూడునె? నాకిమ్ము; ♦ ఈయవేని,
గాచికొమ్మిదినాడాడి ♦ రాచపాడి"

---

దీని కెద వగముదిరిన ♦ దీనుఁడగుచు
భీమసింహుఁడు కార్యంబుఁ ♦ దామసించె.
జయపురీశుఁడు నోరిమి ♦ చాలకుండె.
యోధపురనాథునాగ్రహంఁ ♦ బోహటించె
నిరువురునుగూడి భీముని ♦ ధరణిపైకి
సైన్యములఁ బంపి పీడింప ♦ సాగరకట!
క్రొల్పులులవంటిసైన్యంబు ♦ కోట్లుగలిగి
యరులు కన్నెత్తి చూడంగ ♦ నలవిగాని
యట్టిచిత్తూరుయోధులే ♦ యిట్టులైరి
కాలగతులను గడవంగఁ ♦ గలరె యొరులు.
భీముఁ డెంతయు ఖిన్నుడై ♦ విక్రమమున
వైరివీరులఁ జెండాడ ♦ వలనులేక
కోటలోనుండి లోలోనఁ ♦ గుములుచుండె.
వైరిబాధలు మితిమీఱె ♦ వచ్చెఁ గరవు
ప్రజలు దినమొకయుగముగ ♦ వనరుచుండ్రి.
పరులు పురసమీపమునకు ♦ వచ్చుచుండిరి

---

అంతనారాజు "దర్బారు" ♦ సందువిడిసి
ప్రజలతో దైన్యమున నిట్లు ♦ పలుకసాగె

"నాదుప్రజలార నేఁడున ♦ న్నాదరించి
యీయుపాయముఁ దప్పను ♦ పాయమేమొ
చెప్పు డయ్యయొ నేనేమి ♦ సేయఁజాల
మీరుదాసీనులై యిట్టు ♦ లూరకుండ్రి
మూగలా? మీరు మాటాడ ♦ మొనయరేమి?
ప్రోవఁజాలరే నన్ను శ ♦ త్రువులనుండి?
ఏమి? యొకఁడును లేఁడో ♦ యింతవలఁతి?
తలలు వ్రాలిచి సిగ్గిలి ♦ ధరణిఁ జూచు
చుండిరిది యేమిపాపంబు ♦ శూరులార?"

---

అనుఁడు నీపోటుమాటల ♦ కందొకండు
మంత్రి "యమిరుద్ది" యనువాఁడు ♦ మందగతిని
లేచి పల్కెను "ప్రభువరా ♦ నీచమతిని
నాకుఁ దోచెడునొకబుద్ధి ♦ నను క్షమించి
రక్షసేసినఁ జెప్పెద ♦ ప్రవిమలాత్మ"
యనఁగ "నట్టులె చెప్పుమీ" ♦ యనియె భీముఁ
డంత నామంత్రి పల్కెన ♦ త్యంతవినయ
ఫణితి నావిషయుక్తిని ♦ పుణుఁడగుచు

---

"ఓ మహారాజ నీవునీ ♦ భూమిప్రజలఁ
గావనెంచిన నొక్కటే ♦ కలదుత్రోవ
అదియుఁ జెప్పఁగ నామది ♦ యడలుఁ జెందు.
చెప్పకున్నను బ్రజకెల్ల ♦ ముప్పువచ్చు
బహుజనంబులకొఱకొక్క ♦ ప్రాణహరణ
మవసరంబైనచో దాని ♦ నాచరింప

## కృష్ణకుమారి.

వలయుఁగావునఁ జెప్పఁగ ♦ వలసె నాకు
నోరురాకున్న దక్కటా ♦ ధీరవర్య"

---

అనిన భీమసింహుఁడువల్కె ♦ "అనఘసంశ
యింపఁబనిలేదు చెప్పుము ♦ హితమదేమొ"
అనఁగ నాకఠినాత్ముఁడు ♦ ననియె నిటుల
దేనికై యిట్టివ్రీశయంబు ♦ దీనదశయు
వచ్చెనో దానినారసి ♦ వైశముగను
లేనిదానిగఁ జేయుటో ♦ గానిరొయుందు
మార్గమేదియుఁ దోపదో ♦ మానవేంద్ర
యిటులఁ జెప్పఁగవలసెనా ♦ కిట్టిగతులు

---

అనుచుఁ జల్లఁగఁజెప్పిన ♦ నచటివార
లందఱును "హర!హర!"యని ♦ యార్తిమునిఁగి
వేడియూర్పులు విడుచుచు ♦ వీనిచెనకు
వెగటుచూడ్కులనిగుడించి ♦ విముఖులైరి.
వీరరసపుత్రికమలంబు ♦ వినుతచరిత.
ఎల్లజనులకు సద్గర్వ ♦ హేతువగుచు
నుండ, నెవ్వఁడు గీఁడెంచు ♦ దుండగీడు

---

ఆ"యమీరుదీన్"పలుకులా ♦ యధిపునకును
విషముబూసినములుకుల ♦ విధముగాను
వీనులంబడి హృదయంబుఁ ♦ బెల్లగించె.
తనదుగారాబుతనయను ♦ దలఁచుకొనిన
నిలువునీఱయిపోయెను ♦ నెచుబు మిగ్గలె

గాని నానాట రిపుహింస ♦ గాటమయ్యె
స్వప్నజాగ్రదవస్థల ♦ సర్వకాల
మిదియె చింతగ నుండెనా ♦ నృపవరుండు.
చూడఁజూడఁగఁదనముద్దు ♦ సుతనుజంపు
టేయుపాయము గాని వే ♦ ఱేమిగలియుఁ
దోఁపదయ్యెను "బెక్కుమం ♦ దీపగతిని
రాజపుత్రికుమారికకీ ♦ ప్రాణములను
బాయలేదొకొ ప్రజలఁగా ♦ పాడుకొఱకు
మరల నీమెయినట్టుల ♦ ననుచుగాత"

---

అనుచు నారాజు దలపోసి ♦ యవనిజనుల
దానిరాశను దనయన ♦ హాయదశను
గాంచి యెట్టకేలకుఁ గూతుఁ ♦ గరుణవీడి
ప్రజలఁ బ్రదికించుకొఱకయి ♦ బలియొసంగ
నీయకొనియెను గటకటా ♦ యేమనందు
రాజధర్మము కష్టసం ♦ భాజనంబు.

---

అకట!యీాదృష్టకృత్యంబు ♦ నాచరించు
నాతఁడెవఁడనిసంశయం ♦ బచటఁబుట్టె
నొక్కఁడునుదానిఁ జేయఁగ ♦ నొప్పికొనఁడు
రాజునాజ్ఞను దీర్పవై ♦ రాజనములు.

---

అంతనొకపసిచుట్టంబు ♦ సందులకును
విభుడు నియమించి,తనగతి ♦ హీనమైన
నెఱుఁగకున్నట్టినిర్దోష ♦ నరకమనుచు

నాజ్ఞవెట్టెను శివశివా! ♦ యాతఁడటులె
యెదను గుందుచు నృపునాజ్ఞ ♦ కెదురలేక
యిల్లు వెలువడి రాత్రియ ♦ నిష్టమునను
"మాతభూదేవి, ననుమిరింగుఁ ♦ గాతమిపుడె!
నాకరంబులు నిర్దోష ♦ నవ్యరక్త
సిక్తములుగాక యుండుత! ♦ వ్యక్తచరిత
కృష్ణ కన్పడకుండుత! ♦ కృష్ణకరుణ!"
అనుచునంతఃపురములందు ♦ నరయసాగె
తుదకుఁ జెలువలమర్చిన ♦ తూలతల్ప
మునను బరిమళములనీను ♦ పుష్పశయ్య
పైని నిద్రించుకోమలి ♦ యమలహృదయ
మోహనాకార ముద్దుల ♦ మూటయైన
యాసహోదరిఁ గాంచి తా ♦ నట్టెకత్తి
నిలను నిశ్చేష్టుఁడై విడి ♦ యేడ్చెవాఁడు

---

వానిరోదన మాలించి ♦ వనితలెల్ల
మేలుకని వీనిఁగనుఁగొని ♦ నేలఁబడిన
కత్తిఁజూచియు విస్మయ ♦ చిత్తలగుచు
నొత్తి యడిగిరి యిటకేల ♦ వత్తువనుచు
నతఁడు పెదవులు దడఁబడ ♦ నదియుఁజెప్పె

---

అంత కృష్ణయు నిశ్చల ♦ యగుచు లేచి
వంగడంబున కనువైన ♦ భవ్యసరణి
పరమగాంభీర్యధుర్యయై ♦ పలికె బాల

"పొమ్మ!పోయి నాతండ్రితో • మొఱ్ఱిక్కతనుము
ఏను రసపుత్రవంశజ • మ్మృతికిఁ జంక
ననుటెఱుంగవె జనకుఁడా • యంటిననుము
ఇటు రహస్యముగఁ జంప • నేలననుము
ప్రజలగౌరవజన్మముల్ • రక్ష సేయఁ
ప్రాణముల నీయ సంసిద్ధ • రాల ననుము
మానధనుఁడైనతండ్రికి • మానసమున
శాంతినెలకొల్ప నేయుమ • సదనమునకు
సంతసంబునఁ బోయెదఁ • జడియకనుము"

---

అనినఁ గృష్ణకుమారిక • యంబయధిక
దుఃఖమున గోలుమని యేడ్చె; • దుర్భరముగ.
నంతిపురియబలాజనుల్ • వంతమున్గ
గృష్ణయిట్లనిజననివా • రింపసాగె.
"అమ్మ!దుఃఖింపకమ్మ!నీ • వంతగాను
నాదుకర్మము పండెను • నామరణము
పితృమనశ్శాంతి హేతువు • పెట్టితల్లి
యంతకంటెను సంతోష • మవనిఁగలదె
ప్రాణములకంటె మానంబు • బహుఘనముగ
నెంచినానంచు వాఖ్యాతి • యెల్లకాల
మిలను శాశ్వతముగనుండు • నెలమివినుము."

---

# కృష్ణకుమారి.

అనుచుఁ దల్లినూరార్చి • యంత నొక్క
విషపుపాత్రను దెచ్చుక • వేడ్క తోడ
దానిఁ గ్రోలెను గోలునఁ • దల్లి యేడ్చెఁ
గూతురూరార్చె నాపెను • గూడ ననుచు
విషము పనియేమి సేయక • విఫలమయ్యె
నొండు పాత్రము మరల • దానొడచి యీశు
స్తుతియొనర్చుచు గ్రోలెనా • శుద్ధచరిత
భళిర! యిప్పుడును విషము ని • ష్ఫలమెయయ్యె
స్థితియు మృతియును సమమును • స్థిరమతులకు
విషము విషమంబు గాదను • విధము దోప.

---

అంత శుద్ధాంత కాంతల • త్యంత మోద
విస్మయాత్మలై "యీబలి • విబుధవరులు
సమ్మతింపక యున్నార. • లహహా!" యనిరి.
"చచ్చుటింతటికష్టమా • సత్యమూర్తి!"
యనుచు నీశ్వరు వేడినా • యనఘకృష్ణ.
మరల నేడ్చుచు నింకొక • మారు విషము
గన్నెనోర్తియు చిఱునవ్వు • వెన్నెలలను
గాయుమోమునఁ దాఁ ద్రాగెఁ • గంజనయన
యిటులఁ దీరెను శాంతిమై • కృష్ణతనయ.
స్వచ్ఛతమమైన సత్కీర్తి • శాశ్వతముగ.

ఓంతత్సత్.

# మల్లె.

క. శ్రీరమణీదయితసంగుని
కూరిమి చేకూర్చి నన్నుఁ ♦ గోరి ప్రోచు మిం
మ్మారసి ప్రతికృతి పల్కఁగ
చేరుచు నిటఁ జేకొనుండీ ♦ వాక్యమెలర్పన్.

సీ. తోఁటఁగాఁ బుజమ్ముపై ♦ నీసు తెల్తఁగ నీరు, పోసి కాపాడిన ♦ పొలఁతులార!
కార్యభారముఁ ద్రోసి ♦ కడఁగి పందిరి గట్టి, యుద్ధరించిన మాన్య ♦ యువకులార!
తవ్వుగోలఁ గొని గోష్ఠ ♦ త్రివిష్టప్రక్రమంబు, వనుదుఁ బెంచిన భక్త ♦ వర్యులార!
అతులదూసిప ♦ ప్రాణతుల్యమ్ములకీటు, కాకలి యాస్త్రవి ♦ టూటులార

తే. గీ. రఁడు! రండి కపజ్జలఁ ♦ దొంగ! తెండు!
కోరిక మ్ములుసుమములు ♦ [illegible]
బగలు రాత్రి నాకు సే ♦ వ్యలఁగ...యుఁ
దివిరియున్నఁ గొనఁగఁ దప్పు ♦ తప్పులు గను.

సీ. వరలు గులాబి మై ♦ వలె నా గంటు కపాలి. గానఁగా రాదు నా ♦ మేని యందుఁ
బచ్చగన్నేరునందు ♦ వలెఁ బాలజిగురైన, గానఁగా రాదు నా ♦ మేనియందుఁ
పారిజాత పుటోంటి ♦ పారుష్యము గనూరు, గానఁగా రాదు నా ♦ మేనియందు
పొగడ పోలిక మున్ను ♦ మాట్లు గల్గు పెంపు. గానఁగా రాదు నా ♦ మేనియందుఁ

తే. గీ. గుజ్జులును బెద్దలొక రీతిఁ ♦ గోసికొనఁగ
వంగి పాఱుచునున్నాను ♦ వలను గలిగి
దయగొనుండి వెమందముల్ ♦ తల్లులార!
తప్పువట్టంగ దగదయ్య ♦ తండ్రులార?

ఉ. దండలు గ్రుచ్చి కంఠముల ♦ దాల్చుకొనుండు చెడంగుగొప్పులన్
దండిగఁ జెండ్లుఁ జక్రములుఁ ♦ దాలిమిగూర్చి ధరించుకొండు రే
యొండను బాన్పులం బఱచి ♦ యిమ్ముగ నిద్రసుఖమ్ము జేకొనుం
డొండన నేలబేవతల ♦ కుండి వభోగములన్ని బొందుడీ.

ఆ. వె. భక్తవర్యులార ♦ పరమేశు పాదాంబు
జాతములకుఁ ♦ గుసుమ సమితిఁ బూజ
సలిపి మీకు నాకు ♦ జన్మసాఫల్యంబు
గలుగ నిచ్చలాత్మఁ ♦ గొలువుఁడయ్య!

సువర్ణ సూర్యప్రకాశము.

నేను—చిత్రము. చిత్రము. నన్నయ్యగారూ! మఱియొక్క సంగతి. నన్నయభట్టీయము మీరువ్రాయలేదని యిప్పుడొక్క సిద్ధాంతము క్రొత్తగాఁ దలచూపినది. వింటిరా?

నన్న—ఆఁ! ఆఁ! నన్నయభట్టీయము నన్నయభట్టు వ్రాసియుండకపోవుటెలాగు? ఏమినాయనా? నాకుబోధపడలేదు. జైమినిసూత్రాలు జాబాలి వ్రాసియుండునా?

నేను—బ్రహ్మసూత్రములు వ్యాసుఁడువ్రాసినట్లే-నన్నయభట్టీయమును--ఆదేయాంధ్రశబ్దచింతామణిని-ఎలకూచిబాలసరస్వతి వ్రాసెనని సిద్ధాంతీకరిం—చు—చు—న్నా—

తిక్క—సంగిసంగిమాటలాడెదవేల? ఎవరాసిద్ధాంతీకరిఁచుచున్నవారు. స్పష్టముగా విడఁగొట్టి చెప్పరాదా?

నేను—చెప్పినయెడల నేమిలాభము? మీరు వారినిఁ దిట్టఁగలరా? కొట్టఁగలరా? మాననష్టమునకు వ్యాజ్యెము తీసికొనిరాఁగలరా?

నన్న—(నవ్వుచు) నాయనా! నీకాసందేహ మక్కఱలేదు. మాతిక్కనసోమయాజిగారీనడుమ నంతపనియుఁ జేసినారు. సోమయాజిగారూ? చెప్పుమేందుకా?

తిక్క—నాకేమియు భయములేదు. సందేహములేదు. నానజతలోఁగాని పాండిత్యములోఁగాని కవిత్వములోఁగాని నలితొలిలేదు. నాకుబొంకెందులకు? కడుపులోఁ జల్లగదలకుండ నొకచోటఁ గూర్చుండఁదలఁచి గంటముచేతఁబట్టితినిగాని కత్తియే పట్టినయెడల రణతిక్కనలిద్దఱుండియుందురు.

నన్న—అబ్బాయీ! నీపేరేది?

నేను—రామనాథరావు. అయ్యా! మీరుపెద్దలైనను నకు

వదియేండ్లవాఁడనై ననన్నుఁ గేవలమజ్ఞుని సంబోధించినట్లబ్బాయీ! యని పిలువన్యాయమా?

నన్న—నాయనా! తప్పులేదులే! నీవునన్నుఁ 'తాతగారూ' యనిపిలుచుటచేత ని 'న్నబ్బాయీ' యని పిలిచితిని. అదిగాక నీ కంటె నేనెంతవృద్ధుఁడనో నీవెఱుఁగుదువా?

నేను—అదికూడ మీరే సెలవిచ్చెదరుగాక!

నన్న—ఇప్పటిశాలివాహనశక మేదో తెలియకుండ నేనెట్లు చెప్పఁగలను? మీసంవత్సరపులెక్కలెక్కడ మాకెట్లు తెలియును?

నేను—ఇప్పటిశకము 1839.

నన్న—అబ్బా! అట్లయిన నీకంటె నేను దాదాపుగా 850 సంవత్సరములు పెద్ద.

నేను—అలాఁగా! సోమయాజిగారుమీరు దాదాపుగా సమవయస్కులా?

నన్న—ఆయన నాకంటెఁ జిన్న.

నేను—ఏమాత్రపుఁజిన్న!

నన్న—అది నేనెట్లుచెప్పఁగలను? ఏమింతిక్కన్నగారూ!

తిక్క—దాదాపుగా 225 సంవత్సరములుచిన్న.

నన్న—సరే! ఈగొడవకేమి? రామనాథరావూ! ఇప్పటివఱకు నాకాసంగతితలఁచుకొనఁగ నవ్వు వచ్చుచున్నది. నాకు లౌకికము తక్కువయగుటచే నేనెవ్వరితోడను విశేషించి భూలోకవార్తలఁగూర్చి ముచ్చటింపను. తిక్కన్నగారియొద్దకుఁ దఱచుగా నిప్పుడు స్వర్గవాస్తవ్యులగు భూలోకపండితులు వచ్చువాడుకగలదు. అనదువును గారివ్యావాదియొకరు-బుద్ధిశాలియఁట—యిచ్చటకు వచ్చిరి. నాయొద్దకు మొదట వచ్చి మీతోఁగొన్నిసంగతులు ముచ్చటింపవలయు

వని నన్నుఁగోరిరి. "నాయనా! నేను వైదికుఁడను. కుడిప్రక్కనందులోఁ దిక్కనసోమయాజిగారున్నారు. వారియొద్దకుఁ బొమ్మని చెప్పితిని. ఆయన యొక్కడకుఁబోయి "సోమయాజిగారూ! మీరు భారతమంతయు మొదట గ్రామ్యభాషలోనే వ్రాసినమాట సత్యమే కాదా? తరువాత పండితులు తెలివితక్కువచేత శుద్ధమైన మీవ్యావహారికభాషను దిక్కుమాలినగ్రాంథికభాషలోనికి మార్చిరి కాదా?" యనిపలికెను. సోమయాజిగారుగ్రులై "నేనుభారతమును గ్రామ్యభాషలో వ్రాసితినా? నాభాషను దరువాతిపండితులు దిద్దుటకు సమర్థులా" యని గంటముతో నొక్కపోటాతనిని బొడువఁబోవునరికి యాతఁడు చల్లచల్లగ జారిపోయి తరువాత నెన్నఁడిక్కడకు రాలేదు. నేనైనను దిక్కనగారిచ్చటనుంటచే నీతో నింతవఱకు మాటలాడుచున్నానుగాని మఱియొకటి కాదు.

నేను—ప్రస్తుతభారతకవులు ముగ్గురున్నారని నేనింతకుముందు మనవిచేసితినే. వారిలో నొక్కరు—

తిక్క—గట్టిగఁ జెప్పరాదా? సందేహమేల?

నేను—వారిలో నొక్క రివ్వడిగ్రామముననే యున్నారు. వారు ఋషివిగ్రహులు. పరమయోగ్యులు. భారతము తెలిఁగించుతలఁపుతప్ప వారికి మఱియొకతప్పేమియు లేదు. అట్టితప్పైనను మీకు—

తిక్క—వారు మనయొద్దకు రాకపోవుటయేల?

నన్న—ఈభారతపుబాధచేతనే మిమ్ముఁజూచుటకు సందేహించిరనుకొందును. సరే! ఎవరు? ఎలకూచిబాలసరస్వతియా? నన్నయభట్టీయమును వ్రాసినది? ఇంతటితో సరిపెట్టిరా? ఇబ్రహీంసాహేబు వ్రాసినాఁడనియనకపోయిరా? వారికేమి కారణములున్నవి?

నేను—ఒకటా? రెండా? ముప్పదిరెండు కారణము లున్నవి.

నన్న—నాయనా! వినుటకుఁ గుతూహలముగానున్నది. కొన్ని చెప్పుము.

నేను—నాకేమియుఁ దెలియదయ్యా!

తిక్క—ఇదిగో! ఇట్టినగమునగముమాటలు చెప్పినయెడల జాగ్రత్త!

నేను—విమర్శవిషయములు నాకేమియుఁ దెలియవు. ఆవిషయముల నాకభిరుచియు లేదు. కాని లోకమున వాడుక యిట్లున్నదని చెప్పినాను. కోపమా?

నన్న—నాయనా! తిక్కన్నగారిహృదయము సుధాకలశము వంటిది. వాక్కులే కొంచెము కటువుగానుండును. సందేహింపకుము. నీయిష్టానుసారముగఁ జెప్పఁదగినది చెప్పుము.

నేను—మీయెద్ద నెంతస్నేపైన మాటలాడవలయునని యేయున్నదికాని సోమయాజిగారినిఁ జూడ భయమువేయుచున్నది.

తిక్క—నీకుభయమేల? నీపైనాకేమివైరమా? నీవు నిస్సందేహముగా మాటలాడుము. నీదూషణభూషణములను మేము గణించువారము కాము.

నేను—అసంగతియేయిప్పుడు నేను జెప్పఁదలఁచియుంటిని. ఈ మాటనే మీరింతకుముందంటిరి. మాదూషణభూషణములు మీకు లెక్కలేకపోవచ్చును.

తిక్క—వచ్చునేమి? నిశ్చయముగాలేవని చెప్పుచుండలేదా?

నేను—లేకపోయిన మీకీవాద మెందులకు? భారత మెందుకు వ్రాసిన మీకేమి? ఇప్పటికవు లధములైన మీకేమి? మీభారతము నిలువకపోయిననైన మీకేమి? న్యాయముచేత—పిష్టపేషణముగా వేలకొలఁది గ్రంథములు బయలుదేరుచున్నవి. తొమ్మిదాంధ్రశాఖఁ

తలములు. ఆఱునొకటి యాంధ్రోత్తరరామచరిత్రములు. పదుమూడు తెలుఁగుమేఘసందేశములు. ఇటులే యెన్నియో యిప్పటివారికి జంకుకొంకులేదు. ఈజలోదరబాధ, యీబోదకాళ్ల సౌభాగ్యము నీయుబ్బుకామిలలు సరస్వతీదేవికిఁ దగవు. ఈవ్యాధి శీఘ్రముగా నివారణ కావలసినదే. మీరుచెప్పినట్లు విమర్శకభిషక్సార్వభౌముల శల్యతంత్రమాహాత్మ్యమునఁగాని తిరిగి యాంధ్రవాణికి రక్తశుద్ధి, పుష్టి, తేజము, బలము, కలుగవు. కాని భూషణతిరస్కారములతోఁ బాత్రిగాఁబనితేని పరమవేదాంతులైన మీకీగొడవలెందుకొఱకని నేనడిగినాను.

తిక్క—నాకొఱకుఁగాదు. మీకొఱకు. భాషకొఱకు. దేశముకొఱకు. సర్వసంగపరిత్యాగియైన సన్యాసిమాత్రము లోకసంగ్రహార్థము కర్మమాచరింపవలయునుగాదా? ఇదియేమి? ప్రఖ్యాతపండితులగు బౌద్ధులతో జైనులతోఁ బ్రబలవాదములొనర్చిన నాకు నిరక్షరకుక్షివగు నీతో నేఁడు రాద్ధాంతసిద్ధాంతప్రారబ్ధము గలిగినదేమి? చాలుచాలు.

నన్న—రామనాథరావూ. నీవు చెప్పఁదలఁచినదేదో మానివైచినావు.

నేను—మా దూషణభూషణములు మీకు లెక్కలేకపోవచ్చును గాని మీ దూషణభూషణములే మాకు నిత్యము లెక్కగానున్నవి.

తిక్క—అదేల?

నేను—పూర్వము నియోగివైదికవైరములు రాజకార్యములందే కాని యిప్పుడు సారస్వతకార్యములందుఁగూడఁ బ్రాకినవి. ఈపుట్టిమునక మీవలనఁగల్గినది.

నన్న—అయ్యయ్యో! మాకట్టిభేదము లేదే.

నేను—మీకులేనివి మీతరువాతవారికుండఁగూడదా? మీ

కించుగాగమయతియున్నదా? తీసిక, కొట్టిక, యని మీరు ప్రయోగించి యెఱుఁగుదురా? రేఫశకటరేఫములకు మైత్రి మీరంతగా నంగీకరించితిరా! ఇప్పటివారవి పాటించుచున్నారా? లేదా? అట్లే మతములోఁగూడ మీకు లేని భేదము లిప్పుడు కలిగినవి. వైదికుఁడైన నన్నయగారిని నియోగియని పిలుచుటకు నియోగులు దేవులాడుచున్నారు. అట్లుచేయుట మీయందు భక్తిచేత నేయగును. కాని యన్యోన్యవైరము ప్రధానకారణమైయున్నది. నియోగులలో నిరక్షరకుక్షులయినను వైదికుఁడైన నన్నయభట్టుగారిని సామాన్యకవియని తూలనాడుచున్నారు. వైదికులలోఁ బ్రథమానందవాచకపుస్తకమును జదువనివాఁడైనఁ దిక్కనసోమయాజిగారికవిత్వములో రసము లేదని యధిక్షేపించుచున్నాఁడు. ఇంతవఱకంతవిచారముగా లేదుకాని విమర్శకులు సంపాదింపనున్న నూతనగ్రంథజాలముల కర్తృత్వము నిర్ణయించుటలో నీమతవైషమ్యప్రాబల్యము కొంతవ్యత్యాసమును నిఁక ముందుఁ గలుగఁ జేయునేమో యని నేను భయపడుచున్నాను. కవులారా! నేను నిపుణముగా మాటలాడుశక్తిగలవాఁడనుగాను. నాయభిప్రాయము మీకు స్పష్టమైనదా? లేదా?

తిక్క—తెలిసినది. వైదికుఁ డొనర్చిన గ్రంథమును నియోగి రచియించినదనియు, నియోగి చేసిన గ్రంథమును వైదికుఁ డొనర్చె ననియు, నిఁకముందు చెప్పుదురేమోయని.

నన్న—అది యెట్లు సాధ్యమగును?.

తిక్క—తాళపత్రగ్రంథములలో గ్రంథకర్తృవంశావతారవర్ణనఘట్టము లాగివేయుట యీయింద్రజాలమునకుఁ బ్రథమావస్థ.

నన్న—అట్టి మోస మెంతకాలము దాగును? ఆభయ మక్కఱలేదుకాని—రామనాథరావూ! అయ్యయ్యో! బ్రాహ్మణులలో

నిట్టి వైరములు ప్రబలుచున్నవా?

నేను—వారువీరనవలదు. అందఱిలోను వైరములు ప్రబలముగా నున్నవి. దినదినప్రవర్ధమానములై యున్నవి. కుమ్ములాట గుద్దులాట తప్ప వేఱుపనియే లేదు.

తిక్క—ఇది మిగుల శోచనీయముకదా! మాధ్వులేమి? నియోగులేమి? వైష్ణవులేమి? వైదికులేమి? అందఱుకూడ వైదికమతావలంబులేకాదా? ఈవైరములు చాలఁ దప్పుగానున్నవే. మాకాలమున నిట్లే యుండెనా?

నేను—కవులారా! ఈ జాతివైషమ్యములఁగూర్చి నేనొక మూఁడు గీతపద్యములను వ్రాసితిని. విందురా?

తిక్క—నీవు పండితుఁడవువలెఁ గానఁబడుటలేదు. కవిత్వ మెట్లు చెప్పుచుంటివి?

నేను—ఇప్పటి కవిత్వాలవారి కెవ్వరికిఁ బాండిత్య మున్నమాట పనికిరాదు. అది లేకపోయినప్పుడే యిది.

నన్న—నాయనా! చదువుము పాండిత్యమున కెక్కడికి?

నేను—గీ. తెల్లసుద్దకుమఱి విభూ • తికినిబడదు
సుద్దముక్కల రెంటికిఁ • జుక్కయెదురు
పగిలినవిభూతిపండులోఁ • బ్రబలతరము
లైన తెగల రెంటికిని ష • ష్టాష్టకంబు.

బొగ్గుదారిబొగ్గుది • సుద్దబూడిదలకు
దానికెవ్వఁడునైధన • తారవరుస
అరవలకునాంధ్రులకుగుద్దు • లాటఘాటి
పైఁగబ్రాహ్మణాబ్రాహ్మణ • భండనంబు.

ఇదియె మనజాతికీర్తి నొ ♦ కింత సిగ్గు
తలకునొక్కొక్కమతమన్నఁ ♦ దప్పుగాదు
తలకుమూఁడేసితత్త్వము ♦ ల్తలఁపులోన
నొకటి, మాటనొకటి, చేష్ట ♦ నొకటి, యకట!

తిక్క—ఇదేమికవిత్వమోయి! ఇదొక క్రొత్తధోరణిగనున్నదేమి? అదిగాక శుభప్రదమైన కవిత్వములో బూడిదయేమి? బొగ్గేమి? సుద్దయేమి? నైధనతారయేమి? నాపిండకూడేమి? మొత్తుకొన్నట్లేయున్నది.

నేను—ఇంతకంటె మొత్తుకోఁదగిన కవిత్వము మఱియొకటియున్నది. అది మీరు వినకపోవుటచేత నిట్లనుచున్నారు.

తిక్క—అదేమి? అదేమి?

నేను—నవ్యకవిత్వమని సరిక్రొత్తకవిత్వమొక్కటి బయలుదేరినది.

నన్న—అది యెక్కడినుండివచ్చినది?

నేను—అది తూర్పుగాలితో వచ్చిన తుపాను. ఏమిచెప్పుదును తాతగారూ! యతులులేవు. ప్రాసలులేవు. సంధులులేవు. ఛందస్సులులేవు. శబ్దశుద్ధిలేదు.—చిట్టిచిట్టిపాటలు--పొట్టిపొట్టిపల్లవులు--పోనీ గానమర్యాదనుజూతమన్న తాళము ధ్వస్తము. రాగము సంకరము.

నన్న—నాయనా! తూర్పని తుపానని చెప్పినావు. మాకేమియు బోధపడలేదు.

నేను—తూర్పుదేశమున నొక్కమహానుభావులు, ఋషివంటివారు, భక్తులు, గానప్రియులు, కవిత్వధోరణిగలవారు కవిత్వము, గానము, మతము, కలిపి గ్రామ్యాగ్రామ్యభేదము గణింపకుండఁ గొన్ని గీతములు పాడినారఁట. ఆయన మహానుభావుఁడని యాంగ్లేయ

పరిభవులామోదించిరి.. అటుపైన మనవారందఱు కన్నులు తెఱచి పూర్వపు ధోరణులు,-అనఁగా మీధోరణులు-మాని వెచియాకొత్త పుంతలోఁ బడి గిజగిజ కొట్టుకొనుచున్నారు.అర్థము విడకపోవుటచేతఁ బాఠకులను గిజగిజకొట్టుకొనఁజేయుచున్నారు.

తిక్క—రచియించినవారికైన నర్థము తెలియునుగదా?

నేను—అనంగతి మీరడిగితిరి కావునఁ జెప్పవలసివచ్చినది. ఆప్రశ్నము నొక రిదివఱకే యడుగఁ గవితానసమాధినిష్ఠావటిష్ఠలో నేమి చెప్పితిమోకాని యిప్పుడు మేముగూడ దాని కర్థము చెప్పలే మని యువతలివారనిరఁట!

తిక్క—రామనాథరావూ! నవ్యకవిత్వమున నేవైన నొకటి రెండుగీతములుకాని పాటలుకాని పాడఁగలవా?

నేను—నాకురావు.

తిక్క—నీవు దాని నెప్పుడుచూడకయే యుంటివా!

నేను—చూచితిని. నాకు జ్ఞప్తి లేదు.

తిక్క—జ్ఞప్తి లేకపోవచ్చునులే. ఇదిగో! ఈమచ్చుగానుండు నని యొకటిరెండుపాదములు కవిత్వ మెఱిఁగినవాఁడవు చెప్పలేక పోదువా!

నేను—చిత్తము. ప్రయత్నింతును.

గీ. చెంబుపైచుక్క జప్పన ♦ జారిపడఁగ
చిలుకపలుకుచు డిళలతో ♦ నేకమయ్యె.

కవులారా! వారి ధోరణిని నేను జెప్పలేను.

తిక్క—ఏలాగు? ఏలాగు? దానికర్థమున్నదా?

నేను—ఇందులోనున్న సొగసేయది. చెంబు—అనఁగా ఘటము. ఘటమనఁగా నీశరీరము; చుక్కయనునప్పుడు తేజస్స్వంతమైన

పరమాత్మ చెంబుపైఁ జుక్క అప్పున జారిపడఁగ ననఁగా మనుజునకు భగవత్కటాక్షము కలిగినప్పుడని యర్థము. చిలుకపలుకుచు దిశలతో నేకమయ్యె ననఁగా భక్తిచే నార్ద్రమై జీవాత్మ పరమాత్మలో నైక్యమైనదని భావము.

తిక్క—విషయనిగరణమని యింతకంటెసందర్భముగల కవిత్వము స్వల్పముగా మనలో నున్నదే. ఇది నవ్యకవిత్వ మెట్లగును? సరేకాని యేది యొక్కపాట.

నేను—'సరసగీతము' పాడుదునా? కృష్ణుఁడితరగోపికలయొద్దనుండి రాధయొద్దకు వచ్చెను. ఆగోపిక లాతనిచేతికి మల్లెదండను గట్టిరి. అది రాధ కీర్ష్యఁగంటఁ జూచెను. కృష్ణుఁడాచేతిని వెనుక నిడుకొనెను. ఈఘట్టమునుండి రసగీతమారంభము.

కుడిదగుచేతిని వెనుకకు నిడుకొన నేలర కృష్ణా
ప్రియసతి యేమనుకొనకుము వీఁపుమీఁదతామరేరాధా.

తిక్క—చాలుచాలు! ఇఁకఁబాడకు. హుఁ! ఇదికూడ నవ్యకవిత్వముకాదే. జయదేవునిగీతగోవిందాదులలో నీమాదిరి దివ్యకవిత్వమున్నదే.

బిలహరి—ఆది.

జయదేవగోవింద జయదేవమాధవా
జయసర్వజగదీశ జయభక్తవరదా
జయరమారమణకాంచనచేలహరిహరీ॥జయ॥

అమృతప్రవాహసన్నిభమైన యీగానము చెవిఁబడుసరికా మహాకవులు చేతులుజోడించుకొని యట్టెలేచి "ఆహా! నారదమహాముని వైకుంఠమునుండి వేంచేయుచున్నాఁడు కాఁబోలు. ఓన్నమోనారాయణాయ" యని బిగ్గఱగఁ బ్రార్థించిరి. నాకు లేవవలెనని బుద్ధి

యున్నను లేచుటకేమో శక్తి లేకపోయినట్లుండెను. నిట్టూర్పుపుచ్చుకొని నోరు తెఱచుకొని కవులవంకఁ జూచుచుంటిని. మెఱపుమెఱయునంతవేగమున నాకవి మొదట నీతనిలోఁ గలిసెనో యాకవి యాతనిలోఁ గలిసెనో కాని యిద్దఱుగలిసి చేయియెత్తుస్ఫటికలింగముగా మారిరి. ఈవింతచూచునరికిఁ గొయ్యయైపోయితిని. లోపల నే మూలనో చచ్చిచావకుండ మనస్సున్నదికావున « ఆహా! నియోగులేమి? వైదికులేమి? అందఱాశివస్వరూపములేకాఁబోలునని యనుకొంటినేమో! నారాయణమంత్రముజపించుటతోడనే శంకరుఁడు ప్రత్యక్షమగుటచే శివకేశవులకుఁగూడ భేదములేదనుకొంటినికాఁబోలు. ఇంతలో నెవ్వరోవచ్చి శంకరసన్నిధానమున నేనుగూరుచుండి లేవలేదనుకోపముచేతనో మహాలింగాభిషేకమందలిభక్తిచేతనో మహాదేవశంభూయని యుచ్చైస్స్వరమునఁ బలుకుచుఁ గొబ్బరకాయ యొక్కటి « ఫర్లాంగు » దూరమునఁ గూర్చుండిన నాతలపై బళ్లునఁ బగులఁగొట్టెను. హరహరా! యని యొక్కచావుకేక వైచిలేచితిని. ఇక్కడికి స్వప్నమునరి.

× × × ×

లేచిగడగడవడకుచుంటిని. నోటివెంట మాటలేదు. కంటివెంటఁ జూపుకూడలేదేమో—శి—శి—శివా—వా--వాయని లోన గొణుగుకొంటిని. ముగమువెంట నొడలివెంట నీరుగారుచున్నది. అయ్యయ్యో! నిజముగాఁ గొబ్బరకాయ తలపైఁబగిలినదికాఁబోలునని తల తడిమిచూచుకొనఁగఁ గణతపైఁ బెద్దయుసిరికాయయంత బొప్పియున్నది. అయ్యయ్యో! యని మఱింత సంభ్రమపడితిని. కాని మనస్సును గొంతకుదురుపఱచుకొనఁ బ్రయత్నించితిని. కొంతసేపటి కెదుటియూముదపు దీప మగపడినది. ఆఁ! ఇక్కడకుఁ దిఱుగ మనుజ

లలోఁ బడితినిగదాయని యూహించి యీదెబ్బకుఁ గారణ మేమని యోజించితిని. ఇప్పటివఱకు నాకు యథార్థకారణము తెలియలేదు. ఒకకారణమై యుండునేమోయని యూహించితిని. మొదటిపరీక్షపైఁ జీమకుట్టువలన నిద్రపట్టకపోవుటచేఁ దుంగచాఁప వైచుకొనినప్పుడు తలగడపైఁ గూడఁ జీమయుండునేమోయని యెంచి వాల్మీకి రామాయణకోశమును దలక్రిందఁ బెట్టుకొని పండుకొంటిని. అది కఠినముగానుంటచేఁ దల కొంతయొత్తుడై ననిచ్చినది. అదికాక నిద్రలో నొత్తిగిలునప్పుడు తల పుస్తకముపైనుండిజాఱి చాఁపయున్న నేలపైఁ బడియుండును. అందువలన బొప్పికట్టినదని యనుకొంటిని.ఇంతకంటెఁ దగినకారణమును నేను చెప్పఁజాలను. కాలుసేతులు గడుగుకొని స్వప్నమంతయు నామూలాగ్రముగ జ్ఞప్తిలోనికిఁ దెచ్చుకొని యిది నా మిత్రునిచే వ్రాయించి ప్రచురింపింతునని యూహించితిని.

స్వప్నకావ్యమున నేకాధ్యాయము.

సంపూర్ణము. శ్రీ శ్రీ శ్రీ

ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః.

# ఆరవ ప్రకరణము.

## సంధ్యావందనము—దానిప్రస్తుతస్థితి.

మన మేకార్యమునైన నెరవేర్పఁబూనినచో నావిషయమును గూర్చి బాగుగాఁదెలిసికొనుటయు, పిదప దానిని నిర్వహించుటకుఁ బరిశుద్ధమగుమనస్సుతోను అతిదృఢమగు సంకల్పముతోను, పరిపూర్ణమగు నుత్సాహముతోను, నిశ్చలమగు చిత్తముతోను గడంగుట యుక్తము. అట్లుకాదేని దానివంక బోక యూరకుండుట యుత్తమము. అంతియకాని యొక మహత్కార్యమునకుఁ బూనుకొని దానియందు దీక్షవహింపనేరక తాము జేసినదెద్దియో చేయనున్నదెద్దియో తమకే తెలియక హాస్యాస్పదులగుట కడుంగడు శోచనీయము గదా!

ఈయిరువదియవశతాబ్దమున మనలో పెక్కుమంది సంధ్యావందనమును గురువుగారికి యుపనయనప్రథమదివసముననే వప్పగించి కృతకృత్యులైయున్నారు. కావున వారికిని సంధ్యావందనమునకును జోక్యమేమియు లేనేలేదు. వారు పైనఁ జెప్పఁబడిన రెండవపక్షము వారు. వారిని గూర్చి తరువాత ముచ్చటించెదముగాక. ముందు సంధ్యావందనముసల్పువారినిగూర్చి యాలోచింతము. వీరిలో గొందరు తండ్రితాతలవలనిభయమువల్లజేయువారు. మరికొందరికిల్లాలిభయమో యిరుగుపొరుగువారిభయమో పైకర్మమునసెలకొల్పును. ఇక కొందరు తమ యంతరాత్మప్రేరణమునకులొంగి యేదోయొక విధమున దానిని తృప్తిపరచుటకయి భగవత్ప్రార్థననొనర్తురు. దీనికి స్థలములెవ్వి? స్నానముజేయునపుడు గోదావరిలోనో భోజనముచేయు

విస్తరియొద్దనో నియమితకాలము సంధ్యాకాలముగాదు. భోజనము చేయబోవునపుడో గాక స్నానముచేసి వస్త్రనిష్పీడనమొనర్చునపుడో ప్రతియుదయమును గౌతమీతీరమున నెందఱకర్మిష్ఠుల మనము గాంచుచుండుటలేదు. వారేమి చేయుచుందురు? మొలలోతు నీటిలోనో మోకాలిలోతునీటిలోనో నిలిచియుండి వీరు నిమీలితనేత్రులై వేదమంత్రములుచ్చరించుచునే యుందురు. “అశ్రాంతదంతవీణావ్యాపారేణ వేపమానాధరపుటతయా శీతికాపిశాచికానిర్ధారణాయ నిపుణమంత్రజపమివకుర్వంతమ్” ని భోజుడు చంపూరామాయణమున హేమంతర్తువర్ణనావసరమున నుడివినవడువున నీచలిపిశాచమును బోద్రోలునిమిత్త మొనర్చుజపమో యన దంతవీణావ్యాపార మనవరతము జరుగుచునేయుండును. ఇరుప్రక్కలను పాఠశాలాబాలురు విచ్చలవిడిగా నొనర్చు జలవిహారమువల్ల తజ్జలబిందువులు తమశరీరముల నెపుడు తాకునోయనుభీతి యంతరంగమునొకవంక పీడించుచునేయుండును. అట్లు తటస్థించినపుడు వారిపైరూక్షనయనప్రసారమో లేక వారితో తీక్ష్ణమగువాగ్వాదమో సంధ్యావందనముతోఁబాటు జరుగుచునేయుండును. ఇక భోజనాత్పూర్వమొనర్చువారన్ననో వారును వేదమంత్రములనుచ్చరింపుచునేయుందురు. బాల్యమునందే నేర్పబడినవగుటచే స్వరమును సుస్వరముగ నేయుండును. ఉదకమును గ్రిందఁబారఁబోయుచునేయుందురు. సమీపవర్తులగు బంధుమిత్రాదులతో లీలాప్రసంగము నిరాఘాటముగా జరుగుచునేయుండును. గృహయజమానురాలు భోజనపాత్రయందిడుపదార్థముల పరిమితినిగూర్చి చేయిసంజ్ఞ చేయుచునేయుండును. తత్పదార్థముల పరిమళవిశేషమువల్ల నోరూటలూరుచునేయుండును. క్రొత్తచింతకాయపచ్చడిలో కారమును బాగుగ వెయ్యవలెనని భార్య నియమింపఁబడుచునేయుండును. వీనితోఁబా

టు ప్రాతస్సంధ్య, మాధ్యాహ్నికము, తర్పణాదులునుగూడ నడచుచు నాయాకాలమునుబట్టియు క్షుత్పీడనుబట్టియు, నెమ్మదిగనో త్వరితముగనో ముగింపఁబడుచుండును. "అవధానులుగారూ! దర్భాసనమును విప్పుటయాకట్టుటయాఅది" అనులోకోక్తి ముమ్మాటికినిజము.

తిష్ఠకుదిరినగాని నిష్ఠకుదురనేరదుగదా! మనము భుజింపఁబోవునప్పుడును నదిలోనున్నప్పుడును మనదృష్టియంతయు నాకలిబాధమీఁదను జలిబాధమీఁదనే యుండునుగాని మనము ధ్యానింపనెంచు సర్వేశ్వరునిపైనుండునా? కాని సంధ్యావందనమొనర్చునెల్లరును నీవిధముననే యొనర్చుచున్నారని నాయాశయముగాదు. దృఢమనస్కులై తదేకదీక్షతో నీశ్వరునియందె దృష్టినుంచి తాముచ్చరించు ప్రతిశబ్దముయొక్కయర్థమును హృదయస్థముఁగావించుకొనుచు నీమహాకార్యమునకుఁ గడంగుఁబవిత్రచారిత్రు లనేకులుగలరు. వారికెల్ల వేనవేలువందనములు. అట్లుగాని తదితరులనుగూర్చియే మనప్రశంస. మంత్రములుచ్చరించుటయే వీరివంతుగాని యామంత్రములకర్థమేమో వారికక్కఱలేదు. అది భగవంతునకేయెఱుక. ఆమంత్రములలోని విషయమేమో కనుగొనవలెనను కుతూహలమైన వారికిలేదు. ఏవోకొన్నివాక్యములను పంజరస్థశారికలవలె పఠించి యేవోకొన్ని హస్తవిన్యాసములఁ బసిబాలురవలె నొనర్చినమాత్రన నొకమహత్కర్మము నొనర్చితిమనియే వీరియభిప్రాయము. వీరొనర్చితిమనుకొనుచున్న యుత్కృష్టకర్మముయొక్క సారము వీరికిలభింపనేలేదు. వీరికి దొరకినదెల్ల నస్థిపంజరమే. ప్రాణరహితమగునట్టికట్టెయే. సంధ్యావందనముయొక్క ప్రాణము వీరికి దొరకక మొట్టమొదటనే యంతరించి యర్థవేత్తలయొద్దఁ జేరినది. ఉచ్చార్యమాణములగు మంత్రార్థములు మనస్సునకు చక్కఁగా బోధపడి తదనురూపములగు భక్తి, విశ్వాస,

పశ్చాత్తాప, సంతోషాదిచిత్తవృత్తుల యనుభవము మనకు గలిగినప్పుడుగదా మన బాహ్యచేష్ట లర్థవంతములగును. అప్పుడుగదా ఆయా కర్మలయొక్క ఫలము మనకుసిద్ధించును! అంతదనుక మనము చేయు కర్మలన్నియు కేవలము వ్యర్థములేయని పూర్వాచారపరాయణులగు మనమిత్రులు ముమ్మాటికి నమ్మెదరుగాక. "సూర్యశ్చ" అనుటకు బదులు 'అగ్నిశ్చ' అనియు "యద్రాత్ర్యా" అనుటకుమారుగా "యదహ్నాత్" అనియు నుచ్చరించి పిదప సవరించుకొనువారినెందరిని మనము చూచుచుండుటలేదు. దీనికెల్ల మనోనిశ్చలత్వము లేకపోవుటయే. ఇట్టి మనోనిశ్చలతాశూన్యతకుఁ గూడ ప్రధానకారణము మంత్రార్థము బోధపడకుండుటయేయని నిస్సందేహముగా మనము తలఁపవచ్చును.

ఇఁకనాగరకతాపరాయణులగు నాధునికులు పైనఁజెప్పఁబడిన రెండవపక్షమువారు, వీరు సంధ్యావందనముతో నెట్టిసంబంధమును గలిగించుకొనరు. దీనికి కారణము లనేకములు గలవు. వానిలో నొకటి 'పూర్వాచారమగుట' యని మనమనుకొనవచ్చును. పైనుదాహరింపఁబడిన పూర్వాచారపరాయణులకు "విస్సన్న జెప్పినదివేదము" నుమాడ్కి విమర్శన మక్కరలేకయే పూర్వాచారము లెల్ల నవలంబనీయములుగ గన్పట్టునట్లు ఈరెండవపక్షమువారికి పూర్వుల చేనుపపాదితంబులగు కర్మములెల్ల ఛాందసములనియు నిప్పటిదేశకాలస్థితుల కనుకూలములుగావనియు కాబట్టి సుంతయైన నాలోచనమక్కరలేకయే "త్రోసిరాజ" నతగినవనియు గట్టినమ్మకము. వీరిలోకూడ నొకతరగతివారికి సంధ్యావందనము రుచింపకపోయినను ఏదియోయొక విధమగు భగవత్ప్రార్థనమాత్రము తప్పక యుండితీరవలెనని మాత్రము బాగుగ మనస్సున నాటి ప్రార్థనమందిరముల నిమీలితనేత్రులై

తమమాతృభాషయగు నాంధ్రముననో దానికంటెకూడ నెక్కుడభిరుచియు నభ్యాసమునుగల రాజకీయభాషలోనో యీశ్వరప్రార్థన నొనర్చుచున్నారు. ఇదియు నొకయుత్తమపద్ధతియే. భాషయేదియైన నేమి? నిశ్చలహృదయముతో సర్వేశ్వరునిపాదారవిందములకు భక్తితోఁ బ్రణమిల్లి యతని యుత్కృష్టతను తమనికృష్టతను గ్రహించి తామొనర్చిన పాపకర్మలకుఁ బశ్చాత్తప్తులై జ్ఞానప్రసాదమున కాసర్వేశ్వరుని ప్రార్థించినచో నంతకన్న వేరేమి కావలయును? అటులొనర్చువారెవ్వరైనను ఏభాషనుపయోగించువారైనను పూర్వాచారనవీనాచారములపట్ల నెట్టియభిప్రాయములుగలవారైనను వారందరును మనకు వందనీయులే. భాషయననేమి? మనమనస్సులోని యభిప్రాయమును బయటికిఁ దెలియజేయునుపాయము. కావున హృదయ మభిప్రాయశూన్యత నొందుతరి నేభాషయుచ్చరించినను బ్రయోజనములేదు. కాని యేదైన నభిప్రాయమేయుండియున్నయెడల దానిని వ్యక్తీకరించుటకేభాషనైన నుపయోగింపవచ్చును. కాని యొకవిశేషముమాత్రము గలదు. కాళిదాసునికవిత్వముయొక్కగాని లేక షేక్స్పియరుకవిత్వముయొక్కగాని విశేషమును మనము తెలిసికొనవలెనన్న, ఆయాభాషల నభ్యసించి వారివారి గ్రంథముల నామూలాగ్రము సవిమర్శదృష్టితో పఠించినపుడు, వారికవిత్వచమత్కృతి, రసపుష్టి పాత్రౌచితిమున్నగువానికానందపారవశ్యత నొందగలుగుదుముగాని వానిభాషాంతరీకరణములవల్ల నట్టిసంతుష్టిని బొందగలమా? ఎంతటి కవిశిఖామణులకైన నొక్కొక్క వేళావిశేషమున నొక్కొక్క యపూర్వప్రతిభావిలసనమును తన్మూలమున సకలజనచిత్తరంజకంబగు నొకయసామాన్యకవితాధారయు బయలువెడలును. మరియొకతరుణమున నతడే తొంటివిధమున రచియింపఁజాలడు. కావున నట్టిచిత్తరంజకత్వము నొందనిచ్ఛగలిగినపుడు తత్తత్పదగుంభనను పఠించిననే కృతార్థులుకాగ

దు. దానిభాషాంతరీకరణమున కట్టిభాగ్యములవడునా? ఇక కేవలనాట
కాముల భాషావిషయ మేయిట్లుండ, నత్యుత్కృష్టతమమగు భగవ
త్ప్రార్థనాసందర్భమున నుపయోగింపనగు భాషావిషయమునుగూర్చి
వేరచెప్పనేల. కావుననేగదా మహమ్మదీయు లెంతనాగరికశిరోమణు
లయినను దేవతాప్రార్థననొనర్చునపుడు వారిమతగ్రంథమగు "కొ
రాన్" భాషనేయుపయోగింతురుగాని మఱియొక తెలుగునుగాని యింగ్లీ
షునుగాని యుపయోగింపరు. అట్లే క్రైస్తవులుగూడ దేవాలయము
లలో నీశ్వరధ్యానావసరమున 'బైబిలు' భాషనే వాడెదరుగాని యెంతటి
విద్వాంసులైనను స్వతంత్రించి తదితరభాష నుపయోగింతురా? ఇట్లొ
నర్చుటకుఁ గారణమేమి? పరమభక్తాగ్రేసరులగు మహమ్మదు, క్రీస్తు
మహర్షులు మున్నగువా రనేకజన్మలలో ననేకవందలవత్సరము ల
గణ్యతపోనిష్ఠనుండి యెట్టకేలకు సర్వేశ్వరుని కృపావీక్షణముల కిం
చుక పాత్రులై తన్మయత్వమునొందియున్నపుడు, చిత్తవృత్తులన్ని
యు నాపరమేశ్వరునియందే లగ్నములయియుండి యొకప్రక్క నిదివ
రలో తామొనర్చిన పాపకర్మములకు పశ్చాత్తాపమును ఒకవంక క
ళ్యాణమూర్తియనంతగుణముల కపారమగు నానందపారవశ్యతయు,
మఱియొకదిక్కున నచింత్యములగు నతని సృష్టివైచిత్ర్యముల కచ్చె
రువును వేరొకదెస నమ్మహాత్ముని పూర్ణముగా దెలిసికొనఁగోరి దాని
వలయు జ్ఞానశక్తిని యనుగ్రహింపుమని వేడునప్పటి దైన్యమును ఇ
వ్విధమున నసంఖ్యాకములగు మానసికవ్యాపారముల కనురూపములు
గఁ బలువిధములగుసరస్వతీనిష్యందము లుత్పన్నములయి వేదమంత్రా
దిరూపముల వారివారిమతగ్రంథములలో నవతరించినవి. కావున నేమ
నుజుడైన నట్టియానందమును, అట్టిపశ్చాత్తప్తతను, అట్టిదైన్యమును,
అట్టియచ్చెరువును బొంది యందుమూలమున చరాచరాత్మకమగు నీ
నిఖిలప్రపంచమును సృష్టించి పోషించు నమేయమేధాశాలియగు సర్వ

రమేశ్వరునకు మనఃపూర్వకముగ నొక్కవందనము నర్పింపఁగోరునేని యట్లొనర్పఁగలుగుటకు దగినమార్గ మట్టిమంత్రముల నర్థయుక్తములుగఁ బఠించి నిర్మలమైనచిత్తముతో నాభావముల హృదయములో బర్యాలోచనయొనర్చుచు నామంత్రముల స్మరించుటకన్న వేఱొండేమి గలదు? అట్లుగాక మనము స్వయముగా నట్టిప్రార్థనావాక్యములరచించినంతమాత్రమున నట్టిచిత్తవృత్తుల నవ్వాక్యములుగలిగింపనేర్చునో?

ఇది యిటుండనిండు. ఇంతియకాక వేదభాషకును హిందూమాతనమునకు నేదోయొక యవినాభూతసంబంధముగలదని నానిశ్చయము. ఏలయన, వివాహసమయములయందు మహాసంకల్పము "అస్య శ్రీమద్భగవతో మహాపురుషస్య శ్రీమదాదినారాయణస్యాపరిమితశక్త్యాధ్రియమాణస్య" అనుచు నుచ్చైస్స్వనముతో నుచ్చారణచేయుచున్నపుడుగాని వధూవరులగోత్రప్రవరాదికముల పురోహితు లుద్ఘోషించుచున్నపుడుగాని "దశపూర్వేషాందశాపరేషాంమద్వాంశ్యానాం" అని కన్యాదాత తనముద్దులపట్టి నన్యాధీనము గావించునవసరమునగాని వివాహవేదికాసమీపవర్తులగు నెవ్వరికి దేహముపులకింపకుండును? ఎవ్వరికి శరీరమంతట నొకయపూర్వమగు విద్యుచ్చలనము పొడచూపకుండును? ఆనందపారవశ్యమున నేహిందువునకు కనుల బాష్పబిందువులు దొరలకుండును? కావుననే వేదభాషకును, వేదమంత్రములకు నట్టియుత్కృష్టతకలదు కాబట్టి యీమూల్యముననే ప్రార్థనాదికము నొనర్చుట యుత్తమము.

ఇప్పటికి రెండు తెగలవారినిగూర్చి యోచించితిమి. ఇక మూడవతెగవారము మనము. మనస్థితి "దేవునై, గతవునై" యను స్థితిగా నున్నది. వాదప్రతివాదములకుమాత్రమే యొకవైపునకుజేరి పాఠశాలావిద్యార్థులు ప్రతివారమును వారిప్రాసంగికసభల (Debating Societies) లో చర్చించుకొనువిధమున చర్చసలుపుదుము. ఆచట వి

వ్యర్థులయుద్దేశ్యము యదార్థనిరూపణగాక భాషాపరిజ్ఞానమలవడఁజేసికొనుటకును వాదనాసమర్థత వృద్ధిజేసికొనుటకునై యున్నది. ఇకమన వాదములప్రయోజనము కేవలకాలయాపనయేగాని వేరుకాదు. తుదకాచరణవిషయమున నందరము నొకేవిధముగ నున్నారము. పూర్వాచారపరాయణులవలె వేదమంత్రములుచ్చరించుటయులేదు. నవీనులవలె ప్రార్థనామందిరముల మనఃపూర్వకముగా ధ్యానమొనర్చుటయు లేదు. "రెంటికిఁజెడినరేవడ" యనునది ముఖ్యముగా మనకేవర్తించునుగదా! సోదరులారా! ఏల యిట్టిదురవస్థలో మనముండవలెను? దయాళుండైన భగవంతుడు మనకు యుక్తాయుక్తవివేచనమును బ్రసాదించియున్నాడు. ఏదేని యొకవిషయమును బరీక్షించి యిదిమంచిది యిదిచెడ్డది యని నిశ్చయింపఁగల సామర్థ్యము మనకుఁగలదు. దానిని బాగుగా మనముపయోగించెదముగాక. పూర్వులు చెప్పిరన్నంతమాత్రమున దేనిని మనమవలంబించుటయు న్యాయ్యముగాదు. అంతమాత్రమున దానిని నిరసించుటయు యుక్తముగాదు. మన బుద్ధినుపయోగించి దాని యుక్తాయుక్తములవిచారింపవలెను. అట్లు విచారించి యేదోయొక నిశ్చితాభిప్రాయమునకు మనమువచ్చినపుడు తదనుగుణముగా మననడవడిని మార్చుకొనుటకుమాత్రము మనమెప్పుడును సంసిద్ధులమైయుండవలెను. కావున నావిధముననే యీసంధ్యావందన విషయమునుగూడ విమర్శించి యది మనకాచరణీయమని మనకుదృఢమగునమ్మకముకలిగినయెడల, అవశ్యము మనఃపూర్వకముగా తదేకనిష్ఠతో దానినాచరింతము. అట్లుగాక వృథా కాలహరణమనిగాని కేవల హానికరమనిగాని మనయంతరాత్మలకుదోచినపుడు దానితోజోక్యమును పూర్తిగా వదలుకొందము. అంతియగాని " Neither a bird, nor a beast but a bat"(పశువునుగాక పక్షియునుగాక తలక్రిందుపక్షి) యను నాంగ్లలోకోక్తికి పాత్రులమై హేయభావనులము గాకుండెదముగాక.

గలిగిన జల్లెడమీద నూటికి అరపాలునుమించి ముతకచూర్ణము నిలువగూడదు. డెబ్బదైదు (75) రంధ్రములుగలిగిన జల్లెడపై నూటికి అయిదువంతులమించి ముతకచూర్ణము నిలువజనదు. రేఖాంగుళమునకు నూరురంధ్రములుగలిగిన జల్లెడపై ఫాళించిన పండ్రెండు (12) వంతులనుమించి ముతకపదార్థము నిలువగూడదు. రెండవపరీక్షయేమనిన సీమెంటు గట్టిపడుకాలమును గమనించుట. సీమెంటును కొంచెము నీటితోగలిపి గట్టి ముద్దగా జేసి యొకయద్దముమీద బిళ్లవలె తట్టి యారనిచ్చిన నైదునిమేషములలో గట్టిపడనారంభించి, 5 గంటలకాలములో శిలవలె కాఠిన్యత జెందవలె. ఎండినతరి గాజునుంచి యెడబడుట, నుర్రిక్కుట మొదలగు (ఘనవైశాల్యమున) మార్పులుగలుగకూడదు. సీమెంటుయొక్క వర్ధమానశక్తియుఁ బరీక్షసేయనగు. సీమెంటుబిళ్లలను జేసిన 24 గంటలకాలములో చదరపుటంగుళమునకు 350 పౌనుల బలమును గలిగియుండవలయు. అట్టిబిళ్లయేయొక్క దినము తేమగాలియందు నారుదినములు నీటియందును గట్టిపడిన చదరపుటంగుళమునకు 550 పౌనులబలమును గలిగియుండవలయు. ఇంతియకాక తరువాతను మూడువారములలోపల బలమునందు చదరపుటంగుళమునకు 50 పౌనులు వృద్ధిజూపట్టవలయు. సీమెంటు చేతికిగటుకుగ నుండకూడదు. అట్టిసీమెంటు యందునుండు గరిష్ఠములైన యణువులు కాలక్రమమున నీటితోగలసి యుబ్బి క్రియాహానినిగలుగజేయును. కొన్నివిధములు సీమెంటులు బహుత్వరితముననుం, మఱికొన్ని యాలస్యముగను గట్టిపడును. వీనిని క్రమముగ శీఘ్రగతులు; మందగతులని, చెప్పందగు. కాలక్రమమున మందగతులబలము హెచ్చును. శీఘ్రగతులబల మట్లభివృద్ధిజెందజాలదు. గాన సాధారణముగ పనికి మందగతులనే యుపయోగింపనగు. సీమెంటుయొక్క వర్ణము కాలుపునసుస

రించియు రసాయనమిశ్రణముననుసరించియు మారుచుండును. మిక్కిలి గోధుమరంగుగలిగిన సీమెంటు బాగుగ కాలలేదని గ్రహింపవలయు. నలుపుగనుండిన ఉష్ణాధిక్యమై యుండెనని యూహింపనగు. సున్నపుపాలెక్కువయైన నీలమై బూడిదరంగుగనుండు. మంచిసీమెంటు స్వల్పముగ నాకుపచ్చరంగుతో మిశ్రమైన నీలవర్ణమును బొడసూపుచు బూడిదరంగును ప్రాధాన్యముగ గలిగియుండును. సీమెంటును 4 ఘనపుటడుగులు వైశాల్యముగలిగిన పీపాలలోనింపి విక్రయించెదరు. రెండవఘరకము సీమెంటు సామాన్యముగ గోనెసంచులలో నింపబడి విక్రయింపబడును సీమెంటు ఘనపుటడుగునకు 80 మొదలు నూరుపౌనులబరువును గలిగియుండును.

## లోహము (ఇనుము.)

గృహనిర్మాణమందు మనపూర్వులు లోహమును విశేషముగా వాడుకచేసెడివారుకారు. గవాక్షములనారసములకును, ద్వారబంధములగడియలకును మేకులుమొదలగు చిన్నగృహోపకరణములకు మాత్రముపయోగించుచుండిరి. ఆధునికులు లోహమును శిల్పమందు బాహుళ్యముగ నుపయోగించుచున్నారు. పూర్వులకు లోహము కష్టసంపాదితమైయుండెను. ఇప్పుడు లోహము పెక్కుచోట్ల పాశ్చాత్యదేశములందు బహువిపులముగా సంపాద్యమగుచున్నది. హిందూదేశమందును లోహశాలలు పెద్దపెద్దవి బయలువెడలుచున్నవి. 'టాటాలోహశాల' ఇట్టి యాధునికశాలలలో మిక్కిలి పెద్దదియై యున్నది. ఇనుము స్వల్పముగా దొరకుటచేతనే కాబోలును. పనిముట్లాయుధములు మున్నగు వస్తువుల జేయుటను మించి మనపూర్వులు వేఱువిధముగ నినుము నుపయోగించియుండలేదు ఇంటికప్పులవాసములుగాని, వారావధులదూలములుగాని లోహముతో జేయబడి

యుండినటుల నెక్కడనుగానము. ఇటీవల మహమ్మదీయులరాజ్యకాలమందు లోహస్తంభములు మున్నగుశిల్పచాతుర్యములు జేయబడియున్నవి. ఇక్కాలపుగనులబోలు పెద్దగనులను మనపూర్వులెప్పుడును ద్రవ్వియుండలేదని తోచెడిని. భూమ్యుపరితలములందు సులభముగ దొరకు లోహజముల గరగించి ఇనుమును బడయుచుండిరి. లోహకారకవిషయమైన రసాయనికశాస్త్రజ్ఞానమును మనపూర్వులు చక్కగ దెలిసియుండిరని రే. పండితుడు (Professor Ray) నుడివియున్నాడు. డమాస్కస్ కత్తులు, కఠారులు మొదలగునవి హిందూదేశమందుజేయబడి పాశ్చాత్యదేశములకు విపులముగ నెగుమతిజేయబడుచుండినవి. ఇటీవల పాశ్చాత్యుల ఉద్యమోద్రేకముం బట్టి యన్నికళలవలననే ఈకళయును హీనదశ చెందినది. లోహస్వభావమును, లోహజాతులను స్వల్పముగానైనను తెలిసియుండని శిల్పి ఈకాలమందు శిల్పియనిపిలువబడనేరడు. పురాతనములగు దేవాలయములు మున్నగు బృహత్కార్యములు శిలామయములై యున్నవి. ఇప్పటి శిల్పవిద్వాంసులు రాలను దూలములుగ మిక్కిలి నరుదుగ నుపయోగింతురు. ఇటీవల యినుముతోనైనను లేక లోహగర్భమనెడి (ferro concrete or re-inforced concrete) పదార్థవిశేషముతోనైనను దూలములు, స్తంభములు, ఇంటికప్పులు, వారావధులు మున్నగు ననేకశిల్పనాచాతుర్యములు చేయబడుచున్నవి. చెన్నపట్టణమందు నూతనముగా నిర్మింపబడిన నేపియరున్నవంతెన (Napier's bridge) యనెడివారావధి లోహగర్భఘటితమై యున్నది. ఇనుము గనులలో దొరకును. అది గనులయందు మట్టితో గలసియుండును. అట్టియినుమునకు ముతకయినుమని పేరు. ముతకయినుమును కొలుములలో గాల్చి శుద్ధపరచెదరు. అట్టికొలుములు సున్నపుబట్టీలవలెనుండును. ముతకయినుమునందు

గంధకము, కర్బనితము, ఆమ్లజనిదములు స్వచ్ఛలోహముతో గలసి యుండును. ముతకయినుము మొకశుద్ధమిశ్రణము, రసాయనికమిశ్రియణమునై యున్నది. ముతకయినుము ప్రప్రథమమున బట్టీలలో గాల్పబడి తరువాత గొలుములందు గాల్పబడును. కొలుమునందది గరగి ద్రవరూపము జెందును. ఇనుములో శుద్ధమిశ్రణములుగానున్న పదార్థములు లాఘవములగుటచే పైభాగమునదేలును. భారమగు నినుమధోభాగమున జేరును. కొలిమియొక్క నధోభాగమున నుండెడి ద్వారమును తెరచినతోడనే ద్రవరూపమైన ఇనుము వెలువడి యర్ధచంద్రాకారముగలిగిన ఇసుకమూసలలోనికి బారును. నిడుపై అర్ధచంద్రాకారముగలిగిన యీయినుపతుండములు పిగ్ అయిర్న్ (pig iron) యాంగ్లేయభాషయందు బిలువబడుచున్నవి. పోతపోయుట కీపిగ్ అయిర్న్ ఉపయోగింపబడుచున్నది. పిగ్ అయిర్న్‌లో గశ్మలములు మెండు. సిలికతము, మిణుగురులోహము (phosphorous) గంధకము మున్నగునవియుండు. ఇట్టి కశ్మలములలోఁ గర్బము (బొగ్గు carbon) ముఖ్యమైనది. కర్బముయొక్కయు, ఇనుముయొక్కయు శతవిభాగమిశ్రముచేతనే (percentage composition) ఇనుముయొక్క గుణమేర్పడుచున్నది. కర్బమినుముతో రసాయనమిశ్రణమునుండినయెడల నట్టినుము కమ్మరపని (forging) కి నుపయోగించునుగాని పోతపనికి (casting) నుపయోగింపదు. పోతపోయువారు తమపనికి ననువగుపిగ్ అయిర్న్ నుపయోగించెదరు. చిరుతలైన వస్తువులజేయుటకు కాచినతోడనే సులభముగ ద్రవించు సలిలమైన యినుము కావలయును. బలముప్రాధాన్యమైనపట్లఁ తెలుపు రంగుగలిగి కర్బముతో రసాయనమిశ్రణముగనున్న ఇనుమునుపయోగింపవలెను.

క్రీడా—నీతల్లి మిక్కిలి ఖేదములోనుండి నీకొఱకు నన్నంపినారు?

అమలు—సరే దయచేయుము.

క్రీడా—దేవా! యిట్టిమాటలాడుట న్యాయ్యము కాదు. నాకు సరియైనసమాధానము చెప్పుటకు మీకిష్టమయ్యెనా మీతల్లిగారిమురదలను మీకు నివేదింతును. లేదా పోయెదను. నన్ను క్షమింపుఁడు.

అమలు—అయ్యో నావలనఁగాదు.

క్రీడా—ఏమది దేవా?

అమలు—సరియైనసమాధానము చెప్పుట నాకు మతిస్థిరము లేదుగదా? నాకుఁ జేతనయినసమాధానము చెప్పుటకభ్యంతరము లేదు. కాఁబట్టి విషయమేమో చెప్పుము. ఏమి? మాయమ్మ యేమో చెప్పెనఁటివి?

రోచన—ఆమె యిట్లు చెప్పినారు. మీవర్తనమామెకు విరుద్ధముగానున్నది.

అమలు—ఈకొడుకే విరుద్ధపుకొడుకు. ఇంతేనా మీరుచెప్పునది? ఆవిరుద్ధమునకు ఫలమేమి? అదికూడఁజెప్పు.

రోచన—మీరుపరుండఁబోవుటకుముందామె మీతోఁ దనమందిరమున నేమో మాటలాడవలయునని చెప్పినారు.

అమలు—ఏమియయినను దల్లిగదా? ఆమెకువిధేయుఁడనే. ఇంతేనా? ఇంకనేమైననున్నదా?

రోచన—ఒకప్పుడు మీకు నామీఁద మిక్కిలిదయగలిగియుండెడిది.

అమలు—ఇప్పటికినిగలదు. సందేహమేమి?

రోచన—మీమనోవైకల్యమునకుఁ గారణమేమి? కష్టసుఖములు మిత్రులతోఁగాక మఱెవ్వరితోడను జెప్పుకొనుట?

అమలు—అయ్యో! నాకు దగినస్థితి లేదు.

రోచన—అదియేమి? ధర్మరక్షమునకు మీరె ప్రభువులని రాజుగారు స్వయముగా సెలవిచ్చియున్నప్పుడింకను సంశయమా?

అమలు—ఏమో! అంతవఱకు బ్రదికియుండవలెనుగదా?

(నాటకులు సన్నాయితోఁ బ్రవేశింతురు.)

అదిగో సన్నాయి వచ్చినది. ఇటురండు మాట. నాచేత నేదోయవివేకపుమాట యనిపించవలెనని మీరేలఁ బ్రయత్నించెదరు.

క్రీడా—దేవా! నాచెప్పెడిమాటలయందు మర్యాదమీరియుంటి నేని యది నాయవి

తనశక్తివలనఁ గలిగినదానిగాఁ బరిగణించి క్షమింపవలయును.

అమలు—నీమాట నాకుఁ దెలియుటలేదు. సన్నాయి వాయించఁగలవా?

క్రీడా—నాచేతకాదుగదా?

అమలు—బతిమాలెదనోయి!

క్రీడా—నమ్ముఁడు. నాచేతకాదు.

అమలు—నేను వేడుకొనుచున్నాను. ఒక్కమారు.

క్రీడా—అది స్పృశించుటయైన నేనెఱుఁగను దేవా!

అమలు—అదియెంతసులువనుకొన్నావు. అబద్ధమాడుట యెంతసులువో యంతసులువు. ఆరంధ్రములు నీవ్రేళ్లతో మూయుము నోటితో నూపిరిపోయుము. చూచితివా యివి స్థానములు.

క్రీడా—ఔనుగాని నేను దీనిని వినసొంపుగానుండునట్లు వాయింపలేను. నాకా నేర్పు లేదు.

అమలు—చూచితివా! నన్నెంతపనికిమాలినవానినిగాఁ జేసినారో మీరు? మీరు నన్ను వాగించిచూడవలెనని వచ్చినారు. స్థానములు మీకు బాగుగాఁ దెలిసినట్లున్నది? నారహస్యమేమో యూడఁబెఱుకవలయునని వచ్చినారు. నన్ను క్రిందినుండి పైవఱకు వాయింపఁగలరుకాఁబోలు. అందుఁ గావలసినంతయింపు మీకున్నది. మీకు నేనుమంచిసన్నాయిని దొరకినాను కాని దీనిని మీరు మాటలాడింపలేరు. సన్నాయివాయించుటకంటెను నన్నువాయించుట సులువని వచ్చినారేమి? నన్ను మీరేమనుకొన్నను సరేగాని నన్నెంత వేదించినను మీరుచెప్పినట్లెల్ల వాగెడువాఁడనుగాను.

(భానుఁడు పునఃప్రవేశము.)

దేవుఁడు నిన్నురక్షించుఁగాక.

భానుఁడు—దేవా! రాణిగారు వెంటనే మీతో మాటలాడవలయునని యున్నారు.

అమలు—అదిగో! ఆపయిన లొట్టిపిట్టవలె నొక మేఘమున్నది. చూడు.

భానుఁడు—ఔనౌను. అదినిజముగాలొట్టిపిట్టవలెనే యున్నది.

అమలు—లేదు. అదిపిట్టవలె నున్నదనుకొనియెద.

భానుఁడు—ఔనండోయి అలాగే యున్నది.

అమలు—తిమింగిలమువలె నున్నదేమో?

భానుఁడు—ఆఁ! చూడఁగా తిమింగిలమువలెనే యున్నది.

అమలు—అట్లయినయెడల మాయమ్మకడకుఁ గొంచెముసేపుండి వచ్చెదను. వీండ్రకుఁ గావలసిన పని చేసికొనవలెనని నేనెంత తెలివితక్కువమాట చెప్పినను సరియే యనుచున్నారు. మాయమ్మకడకు తరువాత వచ్చెదను.

భాణుఁడు—అట్లని చెప్పెదను.

అమలు—చెప్పవచ్చును. ఇబ్బంది యేమి?

(భాణుఁడు నిష్క్రమించును.)

మిత్రులార మీరు పొండు.

(అమలుఁడుగాక యందరు నిష్క్రమింతురు.)

ఇప్పుడు నిశీథినీసమయమైనది. దయ్యములు, భూతములు తిరుగులాడుచుండెడి వేళ. పగటివేళఁ జేయరాని ఘోరకృత్యములు చేయుట కిదియే తఱి. మెల్లగా నిప్పుడు నాతల్లి దగ్గరకుఁ బోవుదును. హృదయమా! ధైర్యమును విడువకుము. కనికరమా! నాహృదయమునఁ బ్రవేశింపకుము. నన్నుఁ గ్రూరుఁడుగా నుండనిమ్ము. నా వాక్శూలములతో నామె హృదయమును భేదింపవలెను గాని పొడుచుటమాత్రము గూడదు. ఈవిషయమున నాయాత్మయును జిహ్వయును కాపట్యమును వహించుగాక! నామాటలవలన నామె యెంత పరిభవమొందినను క్రియమాత్రము జరిగింపకుండుట కో హృదయమా! నీవంగీకరింపుము.

(నిష్క్రమించును.)

---

## తృతీయరంగము.

ప్రదేశము—రాజునగరునందొకగది.

ప్రవేశము—రాజు, రోచనక్రీడలు.

రాజు—నాకు వానిమీఁదఁ గిట్టకున్నది. వాని యున్మాదము నీరీతిఁ జెలరేగనిచ్చుట క్షేమకరముగఁ దోఁపదు. మీరు సత్వరము సిద్ధపడుఁడు. వానిం గొని మీ రాంగ్లేయదేశమునకు బోవలయును. వీనిని యున్మాదమువలన రాజ్యపరి

పాలనమున కనుకూల మంతరాయము గలుగునట్లున్నది.

క్రీడా—మేము సిద్ధముగానే యున్నారము. మీ సంరక్షణమునకు లోఁబడి యుండువారి సేమమునకై మీరిట్లు పాటుపడుట మీయుదారభావమును దెలియఁ జేయుచున్నది.

రోదన—దేవా ?

ఆ. వె. ఒక్కఁడైనవాఁడె ♦ పెక్కురీతులఁదన
సేమమునకుఁ గృషిని ♦ సేయునపుడు
పెక్కుజనులఁగల్గు ♦ పృథ్వీశు సేమంబు
రక్షసేయవలదె ♦ లక్షగతుల.

రాజున కపాయము సంభవించుట సామాన్యమనుష్యునకుఁ దొసఁగు పొసఁగుటవంటిది కాదు. నుడిగుండమునకుఁ జుట్టుప్రక్కల నున్న వస్తుసముదాయ మంతయుఁ దానిలో మునిగి నశించునట్లు రాజవినాశనమువలన రాజ్యమున కంతకు నంతము సంభవించును. రాజ్యాధికారము కొండమీఁదనున్న పెద్ద చక్రమువంటిది. ఆచక్రమునకు రాజ్యమునందలి సర్వస్వమును ముడివేయఁబడి యుండును. ఆచక్రము దొరలి క్రిందఁ బడెనేని దేశమంతయు దుఃఖమున మునిఁగిపోవును. రాజున కొక్కనికి నెప్పుడు నపాయము రాదు.

రాజు—మీరు మీప్రయత్నమునమందుఁడు. శీఘ్రముగాఁ బోవలెను. హేరాళముగ రానున్న యీయపాయమునకుఁ బ్రతిక్రియ మేమాలోచించెదము.

రోదన, క్రీడ—మా యాలస్యముండదు దేవా!

(అనినిష్క్రమింతురు.)

( భాణుఁడుప్రవేశించి )

భాణు—దేవా! యాతఁడు తల్లిమందిరమునకుఁ బోవుచున్నాఁడు. వారి సంభాషణ మాలకించుటకు నేను మఱుఁగున దాఁగి యుండును. ఆమె వానిని గట్టిగా మందలించునని నానమ్మకము. అయినను దేవర సెల విచ్చినట్లు తల్లి గనుక పక్షపాత మేమైన నుండునేమో యని మఱియొకరు గూడ నాసంభాషణ వినుట మంచిది. మీరు దూరదృష్టి కలవారు. నాకు సెల వొసంగుఁడు. మీరు శయ్యాకేగుటకు ముందే నేను వచ్చి నాకుఁ దెలిసిన వృత్తాంతము నివేదించెదను.

రాజు—బాణుఁడా! సంతోషము.

(బాణుఁడు నిష్క్రమించును.)

ఓహో! నాపాపభారమునకుఁ భారము గనిపించుటలేదు. అది యాకాశమెత్తు పెరిగినది. భ్రాతృహత్యా! దీనికింత శిక్షయని మితియుండునా? ఈపాపము శాంతించుటకు నేనేమిచేయగలను? నాదుర్వృత్తియు దుష్కార్యము నొకదానికంటె నొకటి క్రూరములయి యున్నవి. నాగతి యిప్పుడు పరస్పరవిరుద్ధములైన కార్యముల రెండింటి నేకకాలమున నొనర్పవలసి యేదియుం జేయఁజాలని వాని యవస్థయందున్నాఁడను.

సీ. అగ్రజరక్తార్ద్ర ♦ మైనయీహస్తముల్
గడుగఁజాలునెమింటఁ ♦ గలజలంబు
ననునీచుగణింప ♦ నారాయణునిదైన
సర్వదయాళుత ♦ చాలునొక్కొ
క్షమియింపననుగ్రహ ♦ క్షమకాకరంబైన
ధారుణీజీవికిఁ ♦ దరమగునొకో
పాపభూయిష్ఠమౌ ♦ భావంబుసవరింపఁ
దపములెన్నైనవ్య ♦ ర్థములుగావె
గీ. పాపమునఁబడకుండఁగా ♦ పాడిపడిన
వారిక్షమియించుటకుఁగాక ♦ ప్రార్థనంబు
వలననింకేమియుండును ♦ ఫలముభువిని
ఇదియెనిజమైనఁగలదాశ ♦ యెంతయైన.

నాపాపము గడచును గాని నేనేమని ప్రార్థింతును. నేఁజేసిన హత్యను క్షమింపుమనియా? కాదు!

తే. గీ. ఏమివాంఛించిచేసితి ♦ నీయఘంబు
నట్టిరాజ్యము నేలుదుఁ ♦ బట్టమహిషి
భోగమందుచునాదోస ♦ మాగుమనిన
శరణమొసఁగునెదేవుఁడు ♦ కరుణతోడ.

ఈపాపపులోకమున ధనవంతులవలననే న్యాయ్యము నశించుచున్నది.

ఆ. గీ. పాపమునకు శుభంబు ♦ బడయవచ్చునొక్కప్డు
భువిని; దివినినటులఁ ♦ బొసఁగఁబోదు

పాపపుణ్యములవి ♦ వరుసవేఱుగనిల్చి
ఫలముఁ గట్టికుదుపు ♦ వ్యర్థపడక.

అప్పు డేమిగతి? అప్పు డింకఁ గలుగునదేమి? పశ్చాత్తాప మేమిచేయును? అహా! ఎంతటి దురవస్థపాలైతిని! ఓఘోరపాపపంకదుర్మలినదారుణహృదయమా! ఆపదుపేతవై దానింబాయుటకుఁ జేయు ప్రయత్నమున మఱింత యాపదం జిక్కుకొనుచున్నావు.

గీ. జిగురుగండెఁ దగులుకొని ♦ యెగిరిపోవఁ
జాదుపక్షికి మఱికొంత ♦ చుట్టుకొనెడి
జిగురుగతినీవు చెనఁటివై ♦ చేసినట్టి
పాపమది బాయఁజూచినఁ ♦ బ్రబలుచుండె.

ఓదేవతలారా! నన్నెట్లయిన రక్షింపుఁడు. ఓకఠినజానువులారా! వంగుఁడు. ఎన్నఁడు లొంగి యెఱుఁగని నాహృదయమా! పసిబిడ్డవలె మెత్తనగుము. సర్వము శుభమగుఁగాక!

(వెళ్ళి జానువులమీఁద నిలిచి ప్రార్థించును.)

అమలుఁడు—దొరకినది సమయము. ఇంతకంటె మఱి తిరి దొరకదు. ఇప్పుడు వీఁడు భగవద్ధ్యానము సేయుచున్నాఁడు. తలఁచుకొన్న పని నిప్పుడు చేసివేసెదను. తోడనే వాఁడు స్వర్గతుఁడగును. నాపగతీరును. అదియే ఆలోచనీయమైన విషయము. ఒక దుర్మార్గుఁడు నాతండ్రిని జంపినాఁడు. అందులకై కొడుకునైన నేను వీని స్వర్గతుం జేయుచున్నాఁడను. ఇది వాని కుపకారము చేయుటఁగాని నాపగతీర్చుకొను టెట్లగును. వీఁడు మాతండ్రిని భోగపరాయణుఁడై యుండఁ బశ్చాత్తాపమునొందుట కవకాశము నీయకుండఁ జంపివైచినాఁడు. అందుచేత నాతండ్రి కుత్తరలోకమున నెట్టిగతి గలిగినదో తెలియరాదు. నాబుద్ధినిపట్టి చూడఁగ సందర్భ మతనికిఁ బ్రతికూలముగఁ గనఁబడుచున్నది. అట్టివిషయములో వీఁడు పాపములకుఁ బశ్చాత్తాపము నొంది యాత్మను బరిశుద్ధముచేసికొని ప్రయాణమునకు సిద్ధముగ జాగ్రతపడి యుండినపుడు చంపుటవలన నాపగతీరునా? తీరదు. ఖడ్గమా! ఇప్పటికి నీయొరం బ్రవేశింపుము.

చ. తరుణమువేచియీఖలునిఁ ♦ ద్రాగినయప్పుడో నిద్రనోరుషన్
బొరలెడువేళనో; కుటిల ♦ బుద్ధిని జూదము నాడునప్పుడో

దురితప్రవృత్తి నుండఁగని ♦ త్రుంతు శిరంబును తాపమొందగన్
దఱియుడకుండ; నట్లయినఁ ♦ దథ్యముగా నరకంబునన్ బడున్.

అప్పుడక్కడ తగినశిక్షవానికగుగాక! మాయమ్మ వేచియుండును. చండాలుఁడా దీనివలన నీరోగము మఱింతముదిరి పీడించునులే.

(నిష్క్రమించును.)

(రాజు లేచి ముందునకువచ్చి)

గీ. అరయ నానుడులే స్వర్గ ♦ మంటుచున్న
నాదురూహలు ధారుణిఁ ♦ బాదుకొనియె;
తలఁపునను లేని మాటలు ♦ తథ్యమరుగ
నేర్చు నేయిలవ్యర్థమై ♦ పేర్చుఁగాని.

(రాజు నిష్క్రమించును.)

## చతుర్థరంగము.

ప్రదేశము—మఱియొకగది.

ప్రవేశము—రాణి, బాణుఁడు.

బాణు—అతఁడు తిన్నగ వచ్చును. వాని నెట్లయినఁ దగిన ప్రశ్నలువేసి సరియైన సమాధానము చెప్పునట్లు చేయవలయును. వాని చేష్టలు సహింపరానివై యున్నవనియు మీరు వానిని రాజకోపమునకుఁ బాత్రుఁడు గాకుండఁ గాపాడితి మనియుఁ జెప్పవలయును. నేను మాటుననుండి చూచుచుండెదను. ఏమియు మోమోటపడక వానితో నిష్కర్షగ మాటాడవలయును.

అమలు—(తెరలో) అమ్మా! అమ్మా! అమ్మా!

రాణి—సరే! అలాఁగే. అందునకు సందేహము వలదు. భయపడకుము. ఓయమ్మ. వాఁడు వచ్చుచున్నాఁడు.

(బాణుఁడు మాటునకేగును. అమలుఁడు ప్రవేశించును.)

అమలు—అమ్మా! ఏమిటికథ!

రాణి—అమలుఁడా! నీవు నీతండ్రికిఁ జాలఁ గోపము తెప్పించినాఁడవు.

అమలు—అమ్మా! నాతండ్రికిఁ నీవు చాలఁ గోపముఁ దెప్పించినావు.

రాణి—రావోయి! నీవు వేళాకోళముగ మాటలాడుచున్నావు.

అమలు—పోదూ! నీవు క్రూరవాక్యములతోఁ బ్రశ్నించుచున్నదానవు.

రాణి—ఏమిది! అమలవర్మా!

అమలు—ఏమి? ప్రస్తుతాంశమేమి?

రాణి—నీవు నన్ను మఱచిపోయితివా?

అమలు—లేదు. లేదు. దైవసాక్షి. నీవు రాణివి. నీపెనిమిటితమ్మునికి భార్యవు. మఱియుం నాకుఁ దల్లివి. అదే వచ్చినముప్పు.

రాణి—అట్లయిన నీతోడ మాటలాడుటకుఁ దగినవారి నే నియోగించెదను.

అమలు—రమ్ము. రమ్ము. కూర్చుండుము. వెళ్లకు. నేను నీకొకయద్దముఁజూపెదను. దానిలో నీలోతంతయుఁ గనఁబడును. అది చూచుకొనిగాని నీవు పోరాదు.

రాణి—ఏమిచేయుదువు? చంపవుగద! అయ్యో రక్షింపుఁడు. రక్షింపుఁడు!

భాను—(వెనుక) ఏమి? రక్షింపుఁడు. రక్షింపుఁడు.

అమలు—(కత్తిదూసి) ఏమి? ఓరిపందికొక్కా! ఇక్కడనుంటివా? దీనితో నీపని సరి. (అనివేసియును.)

భాను—(వెనుక) అయ్యో చచ్చితిని. (చనిపోవును)

రాణి—అరే దురాత్మా! ఏమిచేసితివి?

అమలు—ఏమో నాకుఁ దెలియదు. రాజా? వాఁడు?

రాణి—ఎంతదారుణకృత్యము! ఎంతసాహసము!

అమలు—దారుణకృత్యమా? అమ్మా! యిది? ఔను! మగనిఁజంపినవానితమ్మునిఁ బెండ్లియాడు నంతటి దారుణమైనదే కాఁబోలు నిదియును! కొంచమించుమించుగా.

రాణి—మగనిఁజంపుటయా?

అమలు—ఔను. అదే నేననినమాట.

(అని తెరయెత్తి భానునిఁజూచి)

ఓరి! జోలిమాలినపనులకుఁ బోయెడు నిర్భాగ్యుఁడా! మూర్ఖుఁడా! మూర్ఖుఁడా! పో! నీవనుకొనలేదు రా! నీకంటెఁ బెద్దవానినే యనుకొంటిని?

గీ. జోలిమాలినపసులను ♦ జాలిమాలి
పైనిగొంచును దిరిగిన ♦ ఫలముగంటి
విప్పుడైన బుద్ధితో ♦ తప్పుపనుల
వరుసఁగొల్పుటమాని యీ ♦ శ్వరునిగొలువు.

నీయాత్మను బాగుచేసికొనుము. నిరంతరదుష్కృత్యపరాయణత్వముచే నీయాత్మ నిరవశేషముగఁ జెడిపోవుచుండె గని నేను దానికిఁ జికిత్సఁ జేయఁ బ్రయత్నించెదను.

రాణి—అంతక్రూరముగను దారుణముగను మాటలనుచున్నాఁడవు నేనేమిచేసినదానను?

అమల—ఏమిచేసితివా? చెప్పెదను వినుము. నీవు చేసినదానికలవ

ఉ. స్త్రీజనసంఘమంతటికిఁ ♦ జేటుగఁ గాఁ దలవంపులకై—టా!
యీజగమందు సద్గుణము ♦ నేనిఁక నమ్మఁగఁజాలరాజనుల్
పూజితమైనపేరిమమును ♦ బోచ్చెనునన్నిఁతి కిగ్గులేక నీ
వో, జననింద్య! పెండ్లిముడి ♦ పూజ్యతబోయెను నీకతంబునన్.

తే. గీ. నీవొనర్చినట్టి నింద్య ♦ కార్యముచేత
నగ్ని సాక్షిగాఁగ ♦ జరులు సేయు
పెండ్లియంటి వైన వేద ♦ ప్రమాణము
లయ్యెఁ జూదగాని ♦ యానలట్లు.

చూడుము నీదుష్కృత్యము ధరింపఁజాలక భూదేవికూడ నెంతబాధపడుచున్నదో!

రాణి—అయ్యో! ఏమి? ఇంతక్రూరముగఁ గనఁబడుచున్న నాకార్యకృత్యమేమి?

అమల—చూడుమిటు చూడుము. ఈవిగ్రహమును

ఉ. ఈకుటిలాలకంబులును ♦ నీకతిపేశలము నిట్టివక్షము
స్తోకపరాక్రమంబు గను, ♦ శోభయుఁ జక్కనినేత్రపద్మముల్
ప్రాకటపచ్ఛవిత్రమును ♦ బ్రజ్ఞయుఁ జూచిన లేఖులేనియున్
లోకములోని పూరుషుల ♦ లో నితఁడే మణియంచుఁ బల్కరే!

ఇతఁడు నీతొల్లింటి మగఁడగు నాతండ్రి. ఇఁక నీనీచునిఁ జూడుము. ఇతఁడు నీయిప్పటి మగఁడు.

గీ. అంతఃపురమేఁగునొకొ ♦ యనుచుఁదపించునొకొ
గాఢానురక్తి ♦ రాజమగునొ
మరల మేనుఁగానొ ♦ మార్జాలిపుత్రియగునొ
తుచ్ఛుఁడీనఁడుతండ్రి ♦ తుల్యుఁడౌనొ.

కంటవెన్న ప్రక్కనున్న పాల్లువెన్నవలెఁ బ్రక్కనుండి యాతని శోభమగుచు పాటుపడుచున్నాఁడు. నీకుఁ గనులున్నవా? ఉదర్యరతా వీడి యూహ్నరమున మేయుఁబోవు నీవంటి పసర మేలోకమున నైన నుండునా? అహా! నీకను లేమయినవి? శ్రేష్ఠమయిన నిట్టిదా? నీకు వచ్చిన యుద్దేశము బాల పాంగు వల్లె దూరదృష్టి రానలసినది. వానినుండి వీనినిఁబోఁది కట్టినయుద్ధి నిన్ను వదలించినది? నీకు మొదటనుండిన జ్ఞాన మేగంగలోఁ గలసినది? ఎంత బుద్ధిహీనురాలయినను ఇంత తారతమ్యముగల వస్తువులు రెంటిలో మేలిదాని నెంచుకొనలేక పోవు. ఈరీతిని నీకనులకు గంతలు గట్టిన యాపిశాచ మేది? దృక్శ్రోత్రజిహ్వాఘ్రాణేంద్రియములలో నేదేని యొకటి యాడి యాకూడ రోగగ్రస్తమైయున్న నుగూడ నిట్టిబుద్ధిపొరపాటు నవనిచేయదు. ఓ స్త్రీపకాంక్షమైన సిద్ధా! నీ వెక్కడ నణఁగిపోయితివి? ఇంత వయసు గడచిన స్త్రీయే తుచ్ఛపురాలపుడు లోఁగిపోయి మానస్సును స్వాధీనపఱచుకొనలేక పోయెనే. ఇంక యౌవనమందున్న వారిమనసు మాటానికొంతు సెగపాండతెన్నవలె నిమిషములోఁ గరఁగి నీరై గుణమునూది లోకమున లేకుండఁ బోవలసినదే కద.

గీ. వయసుపోరాడి లోక ♦ వాంఛఁ గఱయించి
యౌవనంబు గడ్డి ♦ నట్టివారె
కామమునకుఁజిక్కి ♦ కానిచేరెలు సేయు
వయసులోనివారి ♦ వశ మెనిలుప.

శాంతి—ఓయమలుఁడా! ఇఁకఁ జెప్పకుము. నాహృదయము బాకులచేఁ గట్టినట్లున్నది. అంతని మచ్చలు గాలముగ నాదృష్టికి నాటుచున్నవి. వాని మాలిన్యమింకఁ బోవునది కాదు.

అమల—కాని పాపకూపములోఁబడి మునిఁగి తేలుచుండఁగలవు కాఁబోలును!

శాంతి—నాయనా! ఊరకుండుము. ఈమాటలు శూలములవలె నాచెవిలోఁ బొడుచుచున్నవి. అమలవర్మా! ఇఁక మానుము.

అమల—ఒకపాతకుఁడు. ఒకద్రోహి. నీమొదటి మగని కిరీటము నపహరించినవాఁడు.

రాణి—ఇంక నేమోయి నాయనా!

అమలు—అతుకులగుడ్డలతో వేసికొనిన రాజవేషముగలవాఁడు.

( భూతము ప్రవేశించును. )

రక్షింపుఁడు దేవతలారా! రక్షింపుఁడు.

అయ్యో ఇటు వచ్చితి వేమికావలయును?

రాణి—అయ్యో! వీనికి మతిలేదు.

అమలు—సమయము చిక్కినప్పుడు కర్తవ్యమును నెఱవేర్పక వ్యర్థముగఁ గాలక్షేపము సేయుచున్న నీకుమారుని మందలించుటకు వచ్చితివా?

భూతము—మఱవకుము. మందగించిన నీకార్యశౌర్యమును బురికొల్పుటకే యీవచ్చుట. నీతల్లి నివ్వెఱపడియున్నది. ఆమెను బలుకరించి యోదార్పుము. ఆరాటమబలల కాయాసము సులభముగఁ దెచ్చును.

అమలు—ఏమమ్మా! అట్లున్నదానవు?

రాణి—అయ్యో! నీవిట్లున్నవాఁడవు. రిక్తప్రదేశమును జూచి దానితో మాటలాడుచున్నాఁడవు. నీప్రాణములు కనులలోనికి వచ్చినవి. నిద్రించుచున్న భటులు శత్రువుల భేరీభాంకారములు వినినతోడనే యదరిపడి లేచునట్లు అణఁగియున్న నీమేని రోమములు ప్రాణములు వచ్చినట్లు లేచి నిలుచుచున్నవి. ఉడికియున్న నీహృదయమును శాంత్యుదకముచేఁ జల్లార్పుము. దేని నట్లు చూచెదవు?

అమలు—వానినే వానినే. మనల నెంత వివర్ణుఁడై చూచుచున్నాఁడో చూడుము. వాని యాకారమును జూచినను, ఇప్పటి రాకఁ జూచినను ఱాళ్లయినను గార్యాచరణమునకుఁ గడంగక మానవు. నన్నుఁ జూడకుము. నీదీనచేష్టలు నాకీనకార్యమున కంతరాయముల గలిగించును. నేను జేయవలసినకార్యము సమర్థనీయము గాదు. రక్తపుఁజుక్కలు జూచుటకు మాఱుగ జాలిచే నేనే బాష్పములు విడువవలసివచ్చును.

రాణి—ఎవరితోడ నీసంభాషణ?

అమలు—అక్కడ నీకేమియుఁ గనఁబడుటలేదా?

రాణి—ఏమియును లేదు. ఉన్నదంతయుఁ జూచుచునే యున్నదానను.

అమలు—ఏమైన విన బడుటయు లేదా!

రాణి—లేదు. మనమాటలే గాని యేమియు లేదు.

అమలు—ఏమి! చూడుము. అదిగో! తల్లఁబోవుచున్నది. ముమ్మాటికిని మా తండ్రియే!—గడప దాఁటినాఁడు.

( భూశాను నిష్క్రమించును. )

రాణి—ఇదంతయు నీకల్పనమే. మతిభ్రష్టులకిది సహజమే. భ్రాంతికి వేయివిధములు.

అమలు—మతిపోయినదా? నానాఁడి నీనాఁడివలెనే స్వస్థముగఁ గొట్టుకొనుచున్నది. నేను చెప్పినది భ్రాంతి గాదు. కావలసినచోఁ బరీక్షింపుము. దానిని మఱల వాక్రుచ్చెద. పిచ్చివాఁడటు చెప్పజాలఁడు. నీవు భగవంతునిచే క్షమింపఁబడఁ గోరుదువేని నీపాపము పలికించుచున్న యీపలుకులు నా భ్రాంతి పలుకుచున్నదని దాఁటివేయఁ జూడకుము. దానివలన నీయాత్మయందలి పాపపుపుండు మానక పైని పొరఁగట్టి లోనఁ బ్రబలి తెలియకుండనే యంతయు విషమువట్టును. దేవునియెదుట నీపాపముల నొప్పుకొనుము. జరిగినదానికిఁ బశ్చాత్తాపపడుము. ముందు పాపములు చేయకుము. కాని కాపట్యమువలనఁ జెడియున్న నీయాత్మను మఱింత చెఱచుకొనకుము. పాపమును సహింపలేక యిట్లు మందలించినందులకు నన్ను మన్నింపుము. ఏమనిన నీపాపకాలమునఁ బుణ్యమే పాపమును బతిమాలవలసియున్నది.

రాణి—అమలుఁడా! నాహృదయమును రెండుముక్కలుగ నఱికివైచితివి.

అమలు—అందుఁ జెడ్డముక్కను విసర్జించి మంచిముక్కనుంచుకొని దానితోఁ బవిత్రముగనుండుము. సెలవు. నీకు వందనములు. నా పినతండ్రిప్రక్కకు మాత్రము పోకుమీ. నీకు సహజముగ సద్గుణము లేకున్న నున్నట్లు నటింపనైన నటింపుము.

గీ. దుర్వ్యసనములఁ దగిలిన ♦ తోనె జ్ఞాన
హానిఁ గలిగించు నభ్యాస ♦ మను పిశాచి
యదియె సద్వృత్తిఁ గలిగెడు ♦ నాప్తయగుచు
మంచిపనులందు భక్తి ♦ వర్తించు నెడల.

నేఁటిరాత్రికి మానితివా రెండవయుపవాసము సుకరమగును. ఇట్లభ్యాసవశమునఁ గ్రమముగ మానివేయవచ్చును. అభ్యాసమువలన మనస్స్వభావమును మార్చుకొనవచ్చును. ఇంకొకసారి నీకు వందనము చేయుచున్నాఁడను. పొమ్ము. నీవు దేవుని క్షమాపణమును గోరినపుడు నేనువచ్చి నిన్ను క్షమాపణమును గోరుకొందును.

ఈ బంతియాటయందు మిక్కిలి ప్రసిద్ధిఁగాంచి యుండలియాధిక్యమువలన ఏథెన్సు (Athens) లోఁ బౌరునికుండు హక్కులను సంపాదించి తనయొక్క ప్రతిమాప్రతిష్ఠాపనముగూడఁబొందిన 'ఏరిస్టానికసు' (Aristonicus) అనునాతనితో నలగ్జాండరు తులఁదూగుచుండెను.

శరీరవ్యాయామమునం దలగ్జాండ రెక్కువశ్రద్ధను వహించుచుండెను. అతఁడాసియాఖండమునందు దాడిసలుపుచున్నప్పుడు కొంచెముతీరికగానున్నయెడల వేఁటయు చురుకుగఁబరుగెత్తురథమునుండి దిగుటయు నెక్కుటయు మొదలయినక్రీడలును అతనికిఁ గాలక్షేపములుగ నుండెడివి.

గుఱ్ఱపుస్వారియం దాతనికిఁగలనేర్పును దెలిసికొనుటకిదివరలోఁ దనతండ్రియెదుట 'బ్యూసిఫేలసు' ను స్వాధీనపరచుకొన్నసంగతియే తార్కాణము.

కాని శరీరవ్యాయామము నిత్యకృత్యములయందు శరీరము జబ్బుపడిపోకుండ నుండుటకును మిక్కిలి శూరునివలె రణరంగమునఁ బోరాడుటకు నుపయోగించవలెననియుఁ గేవలశరీరదార్ఢ్యమునందాధిక్యమును సంపాదించుటకుఁ గాదనియు నాతఁడు తలంచుచుండెను.

గణితశాస్త్రమునం దారిస్టాటలు తనశిష్యునకు విస్తారము బోధించినటులఁ గన్పట్టదు. అలగ్జాండరున కాశాస్త్రమునందుఁగల కొలఁది ప్రజ్ఞయు తనచిన్నతనమునందలి గురువులు నేర్పినదియుఁ దరువాతఁ గొంతకాలము మరియొకగురువునొద్ద నేర్చుకొనినదియునై యుండెను. ఈనూతనగురు వాతనికి రేఖాగణితము నేర్పెనని తెలుపుదురు. అలగ్జాండరున కీవిషయమున జ్ఞానముకలదని తెలుపుట కాతఁడు 'గాజా,' 'టైరు' నగరములలో ముట్టడికిఁ బనికివచ్చుఫిరంగులను జేయించునప్పుడు స్వయముగ వానినిజేయించుటయే ముఖ్యకారణము. కాని పనిచే

యువారు నేర్పరులగుటచేత నాతఁడచటఁ గావించినపని లోకానుభవముగలిగిన నాయకుఁడెవ్వరైనఁ జేయునట్టిదిగనుండెను గాని గణితశాస్త్రమునందును శిల్పమునందును బ్రజ్ఞగలిగినవాఁడు జేయవలసినదిగ లేదు. కావున దీనివలన నలగ్జాండరునకు గణితశాస్త్రమునందుఁ బ్రజ్ఞగలదని నిర్ధారణగఁ దెలుపుటకవకాశములేదు.

ప్రకృతిచరిత్రమునం దాతని కెక్కువయభిమానము గలదు. ఇందులకుఁ దార్కాణముగ నాసియాఖండములో జంతుశాస్త్రమునకును, వృక్షశాస్త్రమునకును వలయుపరిశోధనలను జనులయాచారవ్యవహారములఁ దెలిసికొనుటకు వలయులోకజ్ఞానమును సంపాదించుటకును, శీతోష్ణస్థితి మొదలయిన భూగోళశాస్త్రపరిశోధనలను గావించుటకును నిద్దరుపండితులను నియమించుటయు అరిస్టాటలువ్రాసిన జంతుచరిత్రమునకు వలయుజ్ఞానసంపాదనమున కిచ్చినధనమును ప్రబలనిదర్శనములుగఁ జెప్పవచ్చును. పైనఁదెలుపఁబడిన పండితులశ్రమయొక్క ఫలితమైన గ్రంథములు మనకు లభించుటలేదు. కాని యవివ్రాయఁబడినటుల నక్కడక్కడ నితరగ్రంథములలో వానిపేళ్లుదహరింపఁబడుటచేత మనము తెలిసికొనవచ్చును.

అలగ్జాండరునకు వైద్యమునందుఁ గూడఁ బ్రజ్ఞకలదు. శాస్త్రజ్ఞానము నభ్యసించుటయేకాక తనస్నేహితులకు జబ్బుచేసినప్పుడు వారికిమందులనిచ్చుటయుఁ బథ్యమునుదెల్పుటయుఁగూడ నలగ్జాండరొనర్చుచుండెను.

తర్కమునందుఁగూడ నాతఁడు కొంతపరిశ్రమచేసెను. ఆతని గురువుయొక్క యభిప్రాయప్రకారము తర్కమునకును వక్తృత్వమునకును భేదమేమియును లేదు. ఆధునికకాలమున తర్కమనిన క్రమమైన పద్ధతితో నాలోచించుటను నేర్పుశాస్త్రము. తర్కమునందు మన

స్సుయొక్క తర్కాలోచన కెక్కువప్రాముఖ్యము గలదు. వక్తృత్వము నం దట్టి యాలోచనకుఁగాక యొకవిషయము నితరుల మనముల రంజింపఁజేయునట్లుఁ దెలుపుటకుఁ బ్రాముఖ్య మెక్కువ కలదు. కావునఁ దర్కమునందు మనస్సునకును వక్తృత్వమునందు వాక్కునకును విశేషప్రజ్ఞ కావలయును. కాని 'అరిస్టాటలు' అట్టిభేదమును బాటింపలేదు. అతని శిష్యుఁడైన యలగ్జాండరు పైరెండువిధములైన జ్ఞానమును దనకు రాజ్యాంగపద్ధతులయందును న్యాయాధికారిపదవియందును గావలసినంతదానిని మాత్రము నేర్చుకొని యందు విశేషపాండిత్యము సంపాదింప నిచ్ఛగింపలేదు.

ఈతర్కమునకు సంబంధించినదియేయైన మతమునం దాతని కెక్కువయభిమానము గలదు. ఆధునికకాలమున సర్వసమ్మతమతము కావలయునను మహానుభావుల యభిప్రాయములకంటెఁ గూడనాతని యభిప్రాయములు మిక్కిలి ప్రశంసార్హములు. ఏలయన నాతఁ డనేకదేశములను జయించినను వివిధదేశములలోని జనులయొక్క మతముల నెవరియిచ్ఛవచ్చినట్లు వారవలంబింపవచ్చుననియు భగవంతు నారాధించుపట్టున నొకరియభిప్రాయములను పద్ధతులను రెండవవారు మార్చుటతప్పనియు నాతని యాశయము. అంతియేకాదు. మతము ననుభవమునకుఁ దెచ్చినవాఁడే ఘనుఁడుగాని కేవలశాస్త్రజ్ఞానము సంపాదించి యాజ్ఞానము ననుభవమునకుఁ దెచ్చుకొననివాఁడు ఘనుఁడుగాఁడని యాతనియుద్దేశము.

అరిస్టాటలు తనశిష్యునకుఁ బైనఁ దెలుపఁబడిన యభిప్రాయములను జ్ఞానమును బోధించెను. అట్టిగురువువొద్దఁ జదువుకొనుటచే నలగ్జాండరెట్టిసద్గుణగరిష్ఠుండయ్యెనో తెలిసికొనుటకు సూక్ష్మముగ నాతనిలక్షణములు కొన్నియిటఁ దెలుపఁబడును.

అలగ్జాండరు సంభాషించునప్పు డుపయోగించు పదముల ప్రయోగమునందలి నైపుణ్యమును బానియౌచిత్యమును గురువుగారియొద్దనుండియే నేర్చుకొనెనని చెప్పవచ్చును. అతనియుపన్యాసములును సంభాషణములును యిప్పటికిని లిఖితరూపముగ నున్నవి. కావున వానిభాషను దెలిసికొనుటకు వీలుగనున్నది. అతని యుపన్యాసములన్నియుఁ జిన్నవియు, సాభిప్రాయములైనవియుఁ గావలసినవిషయములనే స్పష్టముగఁ దెలుపునవియునై యున్నవి. అతఁడు వక్తనని యెన్నఁడును దెలుపుకొనలేదు. కాని యాతనికి సంభాషణమునం దెక్కువశక్తి గలదు. ఈవిషయమున నాతనికిని నాతనితండ్రికిని భేదముగలదు. తండ్రి యెల్లప్పుడును దానుమహావక్తనని దెలుపుకొనుచుండెడివాఁడు. అతనికిని దండ్రికిని భేద మీయొక్కవిషయములోనే కాదు. అతఁడు కార్యైకదీక్షగలవాఁడు. మహాశయము గలవాఁడు. తండ్రి కీరెండుసద్గుణములు నున్నటులఁ గాన్పింపదు.

ప్రశ్నములు వేయుటయందును జవాబు చెప్పుటయందు నాతనికి మంచినేర్పుగలదు. అతనికిఁ జమత్కారపుఁబ్రశ్నములు వేయుటయందలి కుతూహలమును దెలిసికొనుటకు హిందూదేశమునఁ దార్కికులతో నాతఁడుకావించిన సంభాషణమును దార్కాణముగఁ జెప్పవచ్చును. కొంచెము విపులమైనను యీసంభాషణ మీక్రిందవివరింపఁబడును.

[ఆపదిమంది తార్కికులలో మొదటఁ దప్పుగా సమాధానము జెప్పినవాని శిరస్సు ఖండింతునని యలగ్జాండరు తెలిపి వారిసమాధానములయొక్క తారతమ్యములను నిర్ణయించుటకు వారిలో నొకనిని మధ్యస్థునిగ నేర్పర్చెను.]

వసంతసేనుఁడు పూర్వప్రబంధంబులయందును, నవలనభరితం బులైన గ్రంథంబులయందును జెప్పఁబడినట్లు గాంధర్వరాక్షసన్యాయం వరవివాహంబుల నామోదించు. దుష్యంతునిబలె, శంతనునిబలె, రాముని బలె, నలునిబలె, స్వయంవరంబులయందు నదీతీరంబుల మనఃపూర్వకముగఁ బ్రేమించి యిచ్చవచ్చిన చెలువను బెండ్లియాడవలయునే కాని తల్లిదండ్రులుముడిపెట్టెడు నేకన్యకనో కట్టుకొని దానితోఁ బ్రదుకు నేర్పుట కాదని వాదించుచుండును. ఆవివాహాంశము వచ్చినప్పుడెల్లఁ బురుషసింహునికిఁ జంద్రస్మిత జ్ఞప్తికివచ్చును. తానుజంద్రస్మితను, నలుఁడు, దుష్యంతుఁడు, శంతనుఁడు, తమతమభార్యలఁ బ్రేమించు దానికంటె నెక్కుడుప్రేమతోఁ బ్రేమించువాఁడనని తనకాపిల్లను దల్లిదండ్రులేచేసిరనియు ఖండించుచుండును.

ఈరెండువిషయమునందక్క తక్కినసమస్తవిషయముల వారిరువురును నేకమనస్కులరు. శరీరములు రెండు. భావమొక్కటి యన వచ్చును.

వసంతసేనుఁడు తనకుఁ దనమిత్రునియొద్దనుండి యుత్తరమేమియు రాలేదని విచారించుచుండెను. "ప్రిలిమినరీ" (Preliminary) పరీక్షలు సమీపించుటచేఁ జంద్రశేఖరరావుగారియింటికి వెళ్ళి కనుగొనుటకుఁగూడఁ దీరికలేకయుండెను. "వచ్చినఁ దనకుఁ గనపడదా" ఏకారణముచేత రాలేదో?" యని వితర్కించును. అంతలోఁ బరీక్షలైపోయినవి. అప్పటికిని బురుషసింహుఁడు రాలేదు.

# ద్వాదశాధ్యాయము.

(గ్రాటంకము.

పరీక్షలయినవెంటనే యాదివారము తీఱుబడిగలదినమని వసంతసేనుఁ డొకనాటియపరాహ్ణమున 'కమీజు' వైచుకొని దానిపైనొకకోటు తొడిగికొని యొకయుత్తరీయము మెడకుఁజుట్టుకొని యొకింత యెండగానుండుటచే గొడుగుకూడఁదీసికొని చంద్రశేఖరరావుగారి యింటికివెళ్లి యేకారణమునఁ బురుషసింహుఁడింకను రాలేదో, తండ్రి కెట్లున్నదో మున్నగునంశములఁ గనుగొనునిమిత్తమై బయలుదేరెను. బయలుదేరి తనగదిమెట్లుదిగునప్పటికిఁ దపాలవాఁడొకజాబును వసంతసేనునకిచ్చెను. అదిచూచుకొనుచు నాడఁబోయినతీర్థ మెదురైనదేయని విప్పిచదువ నది పురుషసింహునియొద్దనుండి వచ్చినయుత్తరమయి యుండెను. దానినామూలాగ్రముపఠించి విషణ్ణాశ్చర్యసంభరితుఁడయి యు యినను నతనిమామగారికివిషయమై తనకంటె నెక్కుడు తెలిసియుండునని బయటివాఁడైనవాఁడుగనుక వెనుకకుమరలక సాగిపోయెను.

అదివఱకెప్పుడును చంద్రశేఖరరావుగారింటికి వసంతసేనుఁడు వెళ్లియుండలేదు అప్పుడప్పుడు పురమందిరోపన్యాససమయములయందునను విహారతాత్కాలికసందర్శనంబులలోను గనుగొనియుండుటచే నాయనయెట్టివారలో నాఁతఁడెఱుఁగును, చంద్రశేఖరరావుగారు తీరికఁగలిగియుండు వాసరమేదైన నున్నయెడల నయ్యదియాదివారమొక్కటియె. ఆనాఁడైనను దీరిక యాయనకు నామమాత్రమే. ఏలయన రచ్చకరుగరుకాని రచ్చకరిగిననాటికంటె నాసెలవుదినమున నెక్కుడు పనియందు మునిఁగి తేలుచుందురు, కక్షదారుల కెడ తెఱపిలేదు.

అయినను మనవసంతసేనుఁడు వెళ్లినతోడనే కూరుచుండుమని గౌరవించెను. అతనిమోమోపర్యాయము మఱింత పరికించి చూచెను. నీకును మాపురుషసింహునకును బరిచయముకాదా యని యడిగెను. వసంతసేనుఁడు "మేమిరువురము స్నేహితులమే" యని పూటాడెను. దానిపై 'మీ ప్రిలిమినరీపరీక్షలైనవా?' యని యడిగెను. వసంతసేనుఁడు అయినవి. నిన్నటితో 'బి. గ్రూపు' (B. group) కూడ పూర్తియైనదియని చెప్పెను. "ఇప్పుడు 'గ్రూపు' లుకూడ వచ్చినవిగా మఱి?" యని యొక్కమాటు నవ్వి "'బి.గ్రూపు' లోనేమిటి?" యని యడిగెను. దానికి "బి గ్రూపునందు హిందూదేశచరిత్ర, భూగోళము మున్నగునవి" యని యాతఁడు బదులుచెప్పెను. అవిప్యాసయినా కాకపోయినా యిబ్బంది లేదుకాఁబోలే. మనచరిత్రములు కట్టకతి పట్టినది. పాఠపద్ధతి యని పెదవివిరిచెను.

కించిదాంగ్లేయభాషాపరిచయముగల యొకానొకకక్షిదారుఁడు ప్రక్కనుండి "ఇవియన్నియు నిట్టిచిన్నికుర్రవాండ్రను జంఘాలకులఁగాని మఱియేమిటికి"ని తనకుఱ్ఱవాఁడు రెండేండ్లనుండి 'సప్లిమెంటరీకోర్సు' (Supplementary course) కడవనేరమి విన్నవించుకొనెను. అంతట న్యాయవాదియు "నీవన్నియు బాగుగవ్రాసితివనితలంతు" నని యనిరి. వసంతసేనుఁడును తలయూఁచెను. అంతట "నీవెవరమ్మా?" యని మఱియొకజానపదకక్షిదారుఁడు వసంతసేనుని బ్రశ్నించెను. వసంతసేనుఁడు తనపేరుఁ జెప్ప "మీయింటిపేరో?" యని యడిగెను. వసంతసేనుఁడు తనయింటిపేరుఁ జెప్పెను. "అయితే రామచంద్రరావుగారియబ్బాయిలామీరు?" అని యడిగె. అవునని బదులిచ్చి యాతఁడా చావడిలోఁ గూరుచుండియున్న వారందఱిలో సాధర్మ్యవిషయైకగ్రంథపేటికలనదగుమును, నాన్యాయవాది ప్రత్యేకపీఠికాగ్రభాగంబునఁ దన్నొకవింతమూలవస్తుసందంబునఁ గాంచుకొని

మె. న్యాయవాదియు "నీయబ్బాయియింటిపేరుఁబట్టిచూడ మాశాఖ
వారలేయగునట్లు వినవచ్చుచున్నది" యనియె. మఱియొకపూర్వా
చారపరాయణ వేషమాత్రుఁడైన కక్షిదారుఁడు "ఇంకను సందియమే
మండి. ఆయింటిపేరువారు రాజమహేంద్రవరమున విశాఖపట్టనప్రాం
తమున ననేకులనరుగుదురు. వారందఱును మీవారే." యని నిశ్చ
యపఱచెను. అంతటన్యాయవాది "అయితే అబ్బాయీ! మీగోత్ర
మేమిటోయి?" యని మిక్కిలి డోలాయమానమానసుండైన న్యా
యవాది ప్రశ్నవేసెను. వసంతసేనుఁడు తనగోత్రముఁ జెప్పెను. న్యా
యవాదియు "అన్నియుఁ బాగుగనేయున్నవికాని వసంతసేనా! నీవు
మఱియొకగోత్రమువాఁడ వైపోయితివోయీ!" యని మాటవిసరి
ప్రక్కనున్న కొండొకమిత్రునితో "ఇదియే మనలోఁ బెండ్లిండ్లకువ
చ్చిన పుట్టుముఁక. మంగళహారతి (న్యాయవాదిగారినాల్గవకుమార్తె)
నెవ్వరికైన నిత్తమాయన్నఁ దగినసంబంధము దొఱకుటలేదే" యని
విఫలత సూచించెను.

దానికెవ్వరో—కక్షిదారుఁడుకాదుకాని, న్యాయవాదివలన న
ద్దిరో యుపకారమపేక్షించి వచ్చినవాఁడు—"అవన్నియుఁ బూర్వ
లకట్టుబాట్లండి. మీయమ్మాయిపేరేమిటి సెలవిచ్చినారు? చిత్రము
గానున్నది? మా వైపెక్కడనువినలేదు." అనియడిగెను. చంద్రశేఖ
రరావుగారిమిత్రుఁడును "వీరియింటిలో పేర్లన్నియు నీలాగుననేయుం
డును. కుఱ్ఱవాళ్లకూడ—ఆఁడుపిల్లలు మొగపిల్లలును—పేర్లకుఁదగిన
ట్లుగ ముద్దువచ్చుచుందురు. ఏదోపుల్లమ్మ వెంకమ్మ రామమ్మయని
పేరులు పెట్టినవారలుకూడ పుల్లమ్మ వెంకమ్మ రామమ్మలలాగుననే
యుందురు" అనియెను. చంద్రశేఖరరావుగారు సవినయముగ "పోనిమ్ము
పేర్లకేమి?" యని వసంతసేనునిఁజూచుచు "ఏమంటావోయి వసంతసే
నా?" యని "ఇతనిపేరును వసంతసేనుడని బాగుగ నేయున్నదనెను."

# WANTED.

Agents to "**Andhraseva**" a Telugu Educational Monthly Journal. Leberal commission paid.

Apply with a half-anna postage stamp to:—

The Editor "ANDHRASEVA"
PITHAPURAM,
*Godavari Dt.*

# Wanted.

Every businessman to have his advertisement made in this Journal. For particulars, apply with half-anna postage stamp to:—

The Editor "**Andhraseva**"
Pithapuram, *Godavari Dt.*

ఆర్. సి.హెచ్. హైస్కూలు ప్రధానోపాధ్యాయులగు మ.రా.రా.శ్రీ కూచి నరసింహముపంతులు బి. ఏ. గారిచే రచింపఁబడిన యీక్రిందిగ్రంథములు మాకార్యాలయమున దొరకును. పోస్టేజి కొనువారే భరించవలెను.—

1. శ్రీరామకృష్ణపరమహంసచరిత్రయు దద్బోధములును.
   పేజీలు 170, 2 వ కూర్పు. వెల రు 0-10-0
2. శ్రీగౌరాంగ (చైతన్యస్వామి) చరిత్రము.
   1 వ భాగము పుటలు ౫7౩. ,, 1-4-0
   2 వ భాగము పుటలు 397. ,, 1-4-0
3. రూపలత. నాటకము (క్రొత్తకథ) పుటలు 150. ,, 0-14-0

వలయువారు, "ఆంధ్రసేవాపత్రికాధిపతిగారు,
పిఠాపురము, గోదావరిజిల్లా"
అని వ్రాయవలెను.